## తెలంగాణ ఉద్యమ నేతపై కెసిఆర్ కుట్ర : జెపిసి కన్వీనర్

**తాండూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరామ్‌పై మాజీ సిఎం కెసిఆర్ కుట్ర మరోసారి బహిర్గతమైందని తాండూరు నియోజకవర్గ జెపిసి కన్వీనర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సోమశేఖర్ అన్నారు. గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ముందస్తు ప్రణాళికతోనే కోదండరాం ప్రమాణస్వీకారోత్సవాన్ని మాజీ సీఎం కెసిఆర్ వాయిదా వేయించి కోర్టు కేసు వేశారని ఆరోపించారు. ఉద్యమ నాయకుడు చట్టసభల్లోకి వస్తుంటే కేసిఆర్ వణికిపోతున్నారని అన్నారు. గత ప్రభుత్వ అవినీతిని చట్టసభలో నిలదీస్తారనే భయంతోనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు పెట్టి కోదండరాంను ఓడించారని ఆరోపించారు. ఇప్పుడు కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేయకుండా కోర్టును తప్పుదోవ పట్టించేలా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ కుట్రలకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ అంతుతేలుస్తామని ఘాటుగా విమర్శలు చేశారు. కేసీఆర్ నీచ రాజకీయాలను నిరసిస్తూ తెలంగాన జన సమితి నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలపాలని సోమశేఖర్ విజ్ఞప్తి చేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మండలంలో ప్రత్యేక అధికారులు నియామకం

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త;**
జనవరి 31న సర్పంచుల పదవీ కాలం ముగియడంతో మండలంలో వ్యాప్తంగా మొత్తం 18 గ్రామ పంచాయతీలు ఉండగా ఇందులో ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఎంపీఓ డ్యానియెల్ తెలిపారు. ఇందులో కోట్‌పల్లి, లింగంపల్లి గ్రామ పంచాయతీకి సివిల్ సప్లయి డిసిఎస్ఓ,రాజేశ్వర్ ప్రసాద్, బార్వాద్, బార్వాద్‌తాండకు తహశీల్దార్ అశాజ్యోతి, జిన్నారం, మోత్కుపల్లి గ్రామ పంచాయతీకి ఎంపీడీఓ లక్ష్మినారాయణ, ఇందోల్, ఒగ్లాపూర్, ఎన్నారం, కొత్తపల్లి, గ్రామ పంచాయతీలకు ఎంపీఓ డ్యానియెల్, కంకణాలపల్లి, ఎన్కెపల్లి, నాగసా న్‌పల్లి, గ్రామ పంచాయతీలకు ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ వేణుమాధవ్, బీరోల్,కరీంపూర్,రాంపూర్ గ్రామ పంచాయతీలకు మండల విద్యాధికారి చంద్రప్ప, అన్నసాగర్,బుగ్గాపూర్, గ్రామ పంచాయతీలకు ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ మధురిలతను నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# ప్రత్యేక పాలన ప్రారంభం

### నేటి నుండి బాధ్యతలు చేపట్టనున్న ప్రత్యేక అధికారులు
### విద్యాశాఖ మినహా మిగితా శాఖల ఉద్యోగులకు బాధ్యతలు
### జిల్లాలలో 559 గ్రామాలకు అధికారులు నియామకం

**రంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలోని 559 గ్రామపంచాయితీల్లో నేటి నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం కానుంది. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ఇకపై పాలన బాధ్యతలను అధికారులు చేపట్ట నున్నారు. పంచాయితీ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాక పోవడంతో గ్రామా లకు ప్రత్యేక అధికారులను నియమించింది.ప్రత్యేక అధికారులుగా విద్యా శాఖ మినహా ఇతర శాఖలన్నింటిని తీసుకున్నారు.

**మహేశ్వరం మండలంలో..**

మహేశ్వరం గ్రామ ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓ నర్సింహులు, అమీర్‌పేట్‌కు తహసీల్దార్ మహ్మూద్ అలీ, నాగారంకు నవత,తుమ్మలూరుకు రవీందర్‌రెడ్డి, హర్షగూడకు ప్రియాంక, దుబ్బచర్లకు శ్రీనివాస్‌రెడ్డి, మన్సన్‌పల్లికి సౌమ్య,కొల్వకొలేకు అరుణ్‌కుమార్, సుభన్‌పూర్‌కు గోవింద్,గట్టుపల్లికి రాంప్రసాద్‌రెడ్డి, పొరండ్లకు విజయ్, మణిక్యం గూడకు శ్రీజన, గోలూరుకు సీతరా మయ్య, అకన్‌పల్లికు గిరిశ్‌దేశ్‌వకి తదితర గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించారు.

**మాడ్గుల మండలంలో..**

ప్రభుత్వం సర్పంచ్‌ల పాలన ముగించడంతో ప్రత్యేక అధికారులను నియమించింది.మాడ్గుల ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓ రాఘవులు,ఇర్విన్ ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ నిరంజన్‌రావు,కొల్కులపల్లికి వ్యవసాయ అధికారి గౌతమ్ కుమార్,నాగిళ్లకు వేజన్న,ఆర్కపల్లికి గొల్ల సాయిరాం,కలకొండకు శ్రీనివాస్,అవురుపల్లికి సోమశేకర్,బ్రాహ్మణపల్లికి నాయబ్ తహసీల్దార్ రాజశేకర్‌రెడ్డి,అపారెడ్డిపల్లికి సూర్యవంశీ, చాంద్రయి న్‌పల్లికి చంద్రకాంత్,నాల్లవారిపల్లికి శ్వేత,కుభ్యతాండకు యాదయ్య,అందుగులకు జయమ్మ,నల్లచేరువుకు పద్మ, దొడ్లపహాడ్‌కు బాలమణి,నర్సయపల్లికి సాయిధీరజ్, అన్నెబోయిన్‌పల్లికి నవ్య,గిరికొత్తపల్లికి జోశ్న,కొత్త బ్రాహ్మణపల్లికి రాజేశ్‌నాయక్,నర్సంపల్లికి గోవర్ధన్,ఫకీరతాండకు వాహిని, ఫీరోజ్‌నగర్ శశాంక్,జయరాంతాండకు మధవి,గుడ్డితాండకు నర్సింహులు,కాశగూడేం, కవిత, సంద్రాలగడ్డతాండకు మాచర్ల నర్సింహా,జర్పుల తాండకు రామచంద్రయ్య, పల్లేతాండకు వెంకటశేష రావు, అంతంపేట సుభాష్‌రెడ్డి,రాందుగ్యలకు బాలకిష్ణలను ప్రత్యేక అధికారులుగా నియమించారు.

**ఇబ్రహీపట్నంలో మండలంలో..**

మండలంలో ప్రత్యేక అధికారులు వీరు కొనసాగనున్నారు. దండుమైలరం ప్రత్యక అధికారిగా తహసీల్దార్ అన్వర్, రాయిపోల్‌కు వెంకటమ్మ,పోల్కంపల్లికి లకుపతి, వేలిమినేడుకు శ్రీనివాస్, పోచారంకు ప్రణీత్, తులేఖాన్ రాజ్యలక్ష్మి,కప్పాడ్‌కు వీరప్రసాద్‌రెడ్డి, చర్లపటేల్‌గూడెం చంటిశ్రీ,నాగాన్‌పల్లికి ఇంద్రసేనరెడ్డి,ఉప్పరిగూడెంకు శ్రీను, ముక్కునూరుకు పల్లవి, నేరపల్లికి శ్రావన్ కుమార్, తుర్కగూడకు రఘు పతి, కర్నంమ్‌గూడకు అనురుధ్‌రెడ్డిలను ప్రత్యేక అధికారులు నియమించారు.

అదే విధంగా జిల్లాలోని 559 గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించారు.



మహేశ్వరం గ్రామపంచాయితీ భవనం




తుమ్మలూరు గ్రామపంచాయితీ భవనం



కొడంగల్‌లో వైద్య,విద్యా కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న అదనపు కలెక్టర్,కిమ్స్ డైరెక్టర్

## సీఎం ఆదేశాలతో కొడంగల్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటుకు అడుగులు

### కొడంగల్‌లో పర్యటించిన కిమ్స్ డైరెక్టర్, వైద్యా, విద్యా డైరెక్టర్ శివరాం
### జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**కొడంగల్,ఫిబ్రవరి 1ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్న కొడంగల్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో గురువారం కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాల్లోని ఉడిమేశ్వరం,అప్పాయిపల్లి, బొంరాస్‌పేట్, నాగిరెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో కిమ్స్ డైరెక్టర్ డాక్టర్ విమల తామస్,వైద్య,విద్యా డైరెక్టర్ డాక్టర్ శివరాంలతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించి క్షేత్రసాయిలో ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య,విద్యా కళాశాల ఏర్పాటుకు స్థల సేకరణ వివరాలను అందించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో వైద్య,విద్య కళాశాల, నర్సింగ్,ఫార్మాసిటి,ఫిజియోధెరపీ కళాశాలల ఏర్పాటు నిమిత్తం ఉడిమేశ్వరం సమీపంలో నిర్మాణం చేపడుతున్న బీసీ గురుకుల పాఠశాల,అప్పాయిపల్లి,బొంరాస్‌పేట్,నాగిరెడ్డిపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లోని భూములను కిమ్స్,వైద్య,విద్య డైరెక్టర్‌లతో కలిసి పరిశీలించారు.పరిశీలించిన భూములకు సంభందించిన వివరాలు,విస్తీర్ణం,చిత్రపటాలతో సహ సమగ్ర వివరాలను అందించాలని ఆయన అధికారులకు సూచించారు. నివేదికలు సమరి ్పంచినట్లయితే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపండం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.అనంతరం కొడంగల్ నియోజకవర్గ కేం ద్రంలోని 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా విస్తరింపజేసేందుకు గాను ఆసుపత్రిలోని స్థలాన్ని కిమ్స్ డైరెక్టర్ విమల థామస్ సందర్శించి పరిశీలించారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న ఆసుపత్రిని పరిశీలించి ఇప్పటికే వినియోగించుకుంటున్న స్థలం వివరాలు,అదనంగా నిర్మాణం చేపట్టేందుకు వీలుగా ఖాళీగా ఉన్న స్థల వివరాల మ్యాపులను అమె పరిశీలిం చారు. స్థల పరిశీలనలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ విజయ్‌కుమార్,డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్,ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ చంద్రప్రియ,సిహెచ్ డాక్టర్ వీణ,డాక్టర్ సాకేత్,బీసీ గురుకుల పాఠశాల రీజినల్ కోఆర్డినేట్ ఆఫీసర్ యాదయ్యగౌడ్,ప్రిన్సిపాల్ శంకర్ పాల్గొన్నారు.

## శ్రీసాయిబాబ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పూజలు



శ్రీసాయిబాబ ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సందర్శించి పూజలు చేయగ, పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మూడుచింతపల్లి మండల కేంద్రంలోని శ్రీసాయిబాబ ఆలయాన్ని మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం మూడుచింతపల్లి మండల కేంద్రంలోని శ్రీసాయిబాబా ఆల యాన్ని సందర్శించి శ్రీసాయిబాబాను ఆయన దర్శించుకుని పూజలు చేశారు. ఆయనతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ కూడ పాల్గొని శ్రీసాయిబాబను దర్శిం చుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగ స్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావును, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లను పలువురు స్థానిక నాయ కులు వారిని ఘనంగ సన్మానించారు. గురువారం కావటంతో శ్రీసాయిబాబ ఆలయంలో ప్రత్యేకంగ పూజలు నిర్వహించారు. అందరిని క్షేమంగ ఉంచాలని శ్రీసాయిబాబాను కోరుకోవటం జరిగిందని వారు పేర్కొన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వం ప్రారంభం

### జిల్లా బికెఎస్ అధ్యక్షులు కె.రాజేందర్‌రెడ్డి

**శామీర్‌పేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదును మేడ్చల్ జిల్లా బికెఎస్ అధ్యక్షులు కె.రాజేందర్ ప్రారంభించారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని పోతారం గ్రామ వ్యవసాయ పొలం వద్ద జిల్లా బికెఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ జిల్లా బికెఎస్ అధ్యక్షులు కె.రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లాలోని రైతులందరు కూడ సభ్య త్వం ను తీసుకోవటానికి ముందుకువ వస్తున్నారని అన్నారు. రైతుల శ్రేయస్సు కోసం బికెఎస్ కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పరంగ, రైతుల పరంగ సమన్వయంగా భారతీయ కిసాన్ సంఘ్ రైతులకు దోహదపడుతుందని, సమస్యలను కూడ బికెఎస్ తరపున ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లటం జరుగు తుంద న్నారు. రైతులకు అన్ని రకాలుగ సేవలు అందించటానికి సంఘ్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోతారం గ్రామ మాజీ సర్పంచు వంగ హరిమోహన్‌రెడ్డి, బికెఎస్ రాష్ట్ర కార్యదర్శి భౌరంపేట్ మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె,సురేందర్‌రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో..




గ్రామపంచాయతీ భవనం దృశ్యం

### నేటి నుంచి అధికారుల పాలన షురూ..
### జిల్లాలో 61మంది స్పెషల్ ఆఫీసర్ల నియామకం : కలెక్టర్ గౌతమ్
### నేడు గ్రామపంచాయతీల్లో అధికారుల బాధ్యతల స్వీకరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ గ్రామాల్లో శుక్రవారం నుంచి అధికారుల పాలన ప్రారంభం అవుతుంది. జిల్లాలోని 61 గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా అధికారులు నియమితులయ్యారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ గౌతమ్ గ్రామపంచాయతీలకు అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు కూడ జారీ చేశారు. శుక్రవారం జిల్లాలోని ఘట్‌కేసర్, కీసర, మేడ్చల్, మూడుచింతలపల్లి, శామీర్‌పేట (ఐదు) మండలాల్లోని వివిధ గ్రామపంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లుగా అధికారులు బాధ్యతలు స్వీకరించనున్నారు. సర్పంచుల ఐదేళ్ల పదవీకాలం పూర్తి కావటంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా వివిధ శాఖలకు చెందిన అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వారిని నియమించారు. గత రెండు మూడు రోజుల నుంచి గ్రామపంచాయతీలకు స్పెష్ ఆఫీసర్ల నియామకానికి కసరత్తులు చేసి నియమించటం జరిగింది. మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు. స్పెషల్ ఆఫీసర్లుగా అధికారులు గ్రామపంచాయతీల్లో కొలువుధీరనున్నారు. దీనికి సంబంధించి కలెక్టర్ గౌతమ్ ఆదేశాలతో డిపిఓ రమణమూర్తి సూచనల మేరకు పంచాయతీల్లో సెక్రటరీలు అన్ని ఏర్పాట్లు చేయటం జరిగింది. మండలాల వారీగ స్పెషల్ ఆఫీసర్ల నియామకాల వివరాలు ఇలా ఉన్నాయి.

**ఘట్‌కేసర్ మండలంలో..**

ఘట్‌కేసర్ మండలంలోని అంకుశాపూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా వై. అరుణారెడి(ఎంపిడిఓ-ఘట్‌కేసర్),అవుశాపూర్‌కు నీరజగాంధీ (జిల్లా హారికల్చర్ అధికారి), చౌదరిగూడకు కె.పద్మజారాణి(డిఆర్‌డిఓ), ఎదులాబాద్‌కు బి.నందకిషోర్ (ఎంపిఓ- ఘట్‌కేసర్), ఘనపూర్‌కు డి.సరిత (డిప్యూటీ సిఇఓ), కాచవానిసింగారంకు బి.దేవసహాయం (జడ్పీసిఇఓ),కొర్రెములకు ఓ.రఘునందన్‌రెడ్డి(డిప్యూటీతహసీల్దార్-ఎల్‌బి), మాదారంకు బి.బలరామారావు(డివైయుఎస్ఓ), మరిపల్లిగూడకు జి.వినోద్ కుమార్(జిల్లాఎస్సీ అభివృద్ధి అధికారి), ప్రతాపసింగారంకు బి.కేశురామ్(జిల్లా బిసి సంక్షేమ అధికారి), వెంకటాపూర్‌కు డి.సరిత(డిప్యూటీ సిఇఓ)లకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు.

**కీసర మండలంలో..**

కీసర మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా యు. అశోక్‌కుమార్ (తహసీల్దార్-కీసర), బోగారంకు జి.రాజేందర్ (జిల్లా మేనేజర్ సివిల్‌సప్లయి), చీర్యాల్‌కు కె.పద్మజారాణి (డిఆర్‌డిఓ), గోధుమకుంటకు పి.రవీందర్ (జిల్లా పరిశ్రమల అధికారి), కరీంగూడకు టి.లింగస్వామి(ఎడిమైన్స్), కీసరకు బి.నందకిషోర్ (ఎంపిడిఓ-ఘట్‌కేసర్), నర్సంపల్లికి పి.గ్యామనాయక్ (ఎంపిడిఓ-కీసర), రాంపల్లిదాయరకు శశిధర్ (ఎంఇఓ-కీసర), తిమ్మాయిపల్లికి పి.గ్యామనాయక్ (ఎంపిడిఓ-కీసర), యాద్గార్‌పల్లికి పి.ప్రభావతి (ఎఎల్‌సి)లు స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు.

**మేడ్చల్ మండలంలో..**

మేడ్చల్ మండలంలోని బండ మాదారంకు అర్చన (ఎఓ-మేడ్చల్), డబిల్‌పూర్‌కు కె.వినూత్న (ఎంపిఓ-కీసర), గౌడవెల్లికి బి.శైలజ (తహసీల్దార్-మేడ్చల్), కొనాయిపల్లికి జె.పద్మావతి (ఎంపిడిఓ-మేడ్చల్), లింగాపూర్‌కు జె.పద్మావతి (ఎంపిడిఓ-మేడ్చల్), మసిరెడ్డిపల్లికి బి.రవి (ఎంపిఓ-మేడ్చల్), నూతన్‌కల్‌కు పి.మేరిరేఖ (డిఎఓ), పూడురుకు బి.దేవసహాయం (జడ్పీసిఇఓ), రాయిలాపూర్‌కు నీరజగాంధీ (జిల్లా హార్టికల్చర్ అధికారి), రాజబొల్లారంకు కె.వినూత్న (ఎంపిఓ-కీసర), రాజబొల్లారం తండకు ఆర్.శ్రీనివాస్‌మూర్తి (డిసిసిఓ), రావల్‌కోల్‌కు వంశీమోహన్ (ఎస్‌డిసి-యుఎల్‌సి), సైదోనిగడ్డతండకు దిలీప్‌కుమార్ (డిటి-మేడ్చల్), సోమారంకు డి.బాలాజీ (ఇడిఎస్సీ కార్పోరేషన్),శ్రీరంగవరంకు ఎండి ఖాసీమ్ (జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి), ఎల్లంపేట్‌కు టి.లింగస్వామి (ఎడి మైన్స్)లు స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు.

**మూడుచింతలపల్లి మండలంలో..**

మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామానికి వి.సునిత (ఎంపిఓ-ఎంసిపల్లి), అనంతారంకు వి.సునిత (ఎంపిఓ-ఎంసిపల్లి), జగ్గంగూడకు వాణిరెడ్డి (తహసీల్దార్-ఎంసిపల్లి),కేశ్వాపూర్‌కు కెవెల్ వత్సలదేవి (ఎంపిడిఓ-ఎంసిపల్లి), కేశవరంకు కెవెల్ వత్సలదేవి (ఎంపిడిఓ-ఎంసిపల్లి), కొల్తూర్‌కు వాణిరెడ్డి (తహసీల్దార్- ఎంసిపల్లి), లక్ష్మాపూర్‌కు డి.బాలాజీ (ఇడిఎస్సీ కార్పోరేషన్), లింగాపూర్‌తండకు జి.వినోద్‌కుమార్ (జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి), మూడుచింతలపల్లికి నాగజ్యోతి (డిటి- ఎంసిపల్లి), నాగిశెట్టిపల్లికి బి.కేశురామ్ (జిల్లాబిసిసంక్షేమ అధికారి), నారాయణపూర్‌కు జి.రాజేందర్ (జిల్లా మేనేజర్ సివిల్‌సప్లయి), పోతారంకు మాదవి (ఎఓ-కీసర), ఉద్దెమర్రికి క్రిష్ణవేణి (ఎఓ-ఎంసిపల్లి) గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు.

**శామీర్‌పేట మండలంలో..**

శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా సత్యనారాయణ (తహసీల్దార్-శామీర్‌పేట), బాబగూడకు కె.వెంకటేశం (జిల్లా ఆడిట్ అధికారి), బొమ్మరాసిపేట్‌కు వాణి గర్గాస్ (ఎంపిడిఓ-శామీర్‌పేట), లాల్‌గడిమలక్‌పేట్‌కు వై.శ్రీనివాస్‌మూర్తి (ఇఇ-ఆర్‌అండ్‌బి), మజీద్‌పూర్‌కు బి.పూర్ణిమ (డిఎఫ్ఓ), మురహ రిపల్లికి (బి.ప్రసన్నలక్ష్మి(డిటి-శామీర్‌పేట), పొన్నాల్‌కు రమేశ్ (ఎఓ-శామీర్‌పేట), శామీర్‌పేటకు సిహెచ్ తనుజ (డిసిఎస్ఓ), తుర్కపల్లికి పి.సైదులు (ఎస్‌డిసి-ఎల్ఎ), యాడారంకు పి.మంగతాయారు (ఎంపిఓ-శామీర్‌పేట)లు గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులయ్యారు. ఇక శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.



సైబరాబాద్ స్పోర్ట్స్ మీట్ దృశ్యాలు

## ఘనంగా ప్రారంభమైన సైబరాబాద్ స్పోర్ట్స్ మీట్

**ప్రారంభించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సైబరాబాద్ 6వ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024 ఘనంగా ప్రారంభమైంది. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, జోనల్ డీసీపీలతో కలిసి బెలూన్లు, పావురాలను ఎగురవేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా సీపీ వివిధ జోన్‌ల నుంచి వచ్చిన పోలీస్ క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముందుగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో పాల్గొంటున్న సిబ్బందిని అభినందించారు. పోలీసు సిబ్బంది అందరూ తప్పకుండా స్పోర్ట్స్ ఈవెంట్స్‌లో పాల్గొనాలని కోరారు. సీనియర్ ఆఫీసర్లు కూడా ఏదైనా ఒక ఈవెంట్‌లో పాల్గొని స్పోర్ట్స్ మీన్‌ను విజయవంతం చేయాలని తెలిపారు. పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు ఎంతో తోడ్పడుతాయన్నారు. పోలీసులు శారీరక ధృఢత్వాన్ని కాపాడుకోవడానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికి ఆరోగ్యం, మానసికోల్లాసం కోసం ప్రతి సంవత్సరం యాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ పోలీసు సిబ్బంది ఎన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందుకున్నారన్నారు. 3 రోజుల పాటు జరిగే ఈ స్పోర్ట్స్ మీట్‌ను తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి టీమ్‌లను ఉత్సా హపరచాలన్నారు. అదేవిధంగా సైబరాబాద్ సీఏఆర్ హెడ్ ఏడీసీపీ మాట్లాడుతూ...ఫిబ్రవరి 1,2,3వ తేదిలలో మూడు రోజుల పాటు ఈ క్రీడలు వివిధ జోన్ల, వింగ్స్ చెందని పోలీసు క్రీడాకారులు ఉత్సాహంతో పాల్గొంటున్నారన్నారు. పోలీసులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. నిత్య జీవితంలోనూ వ్యాయామాన్ని భాగం చేసుకోవాలన్నారు. 1000 మందికి పైగా పోలీస్ సిబ్బంది ఈ ఈవెంట్స్‌లో పాల్గొననున్నారు. ఇందులో 150 మందికి పైగా ఉమెన్ స్టాఫ్ పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీతో పాటు సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ నర్సింహ,బాలానగర్ డీసీపీ శ్రీనివాస్‌రావు, మాదాపూర్ డీసీపీ వినీత్, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, మేడ్చల్ డీసీపీ నితికా పంత్, డీసీపీ అడ్మిన్ రవిచందన్‌రెడ్డి,ఎలెక్షన్ సెల్ డీసీపీ అశోక్, సైబర్ క్రైమ్స్ డీసీపీ శిల్పవల్లి, ఎస్ఓటీ డీసీపీ రషీద్, విమన్, చైల్డ్ సేఫ్టీ సృజనా కర్ణం, రాజేంద్రనగర్ ఏడీసీపీ రష్మి పెరుమాల్, సీఏఆర్‌హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్‌రావు, ఏడీసీపీ క్రైమ్స్ నరసింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## 162 మంది బాలకార్మికులకు విముక్తి

### జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



ఆపరేషన్ స్మైల్-ఎక్స్ ముగింపు సమావేశంలో పాల్గొన్న ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త ఫిబ్రవరి1,వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఆపరేషన్ స్మైల్ ద్వారా 162 మంది బాలకార్మికులకు విముక్తి కాల్పించమని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆపరేషన్ స్మైల్ -ఎక్స్ ముగింపు సమావేశంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పాల్గొని మాట్లాడారు...నెల మొదటి రోజు ప్రారంభం అయి నెల మొత్తం కొనసాగిన ఆపరేషన్ స్మైల్‌లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి 162మంది బాలకార్మికులను కాపాడటం చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి పసి పిల్లలను కాపాడటం జరిగిందని మొత్తం 11 ఎఫ్ఆర్‌లు నమోదు చేయడం జరిగిందని జనవరి నెలలో మొత్తం 162 మంది బాల కార్మికులలో 150మంది బాలురు, 12 మంది బాలికలు ఉన్నారు.ఇందులో 44 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారు.బాలకార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకుంటే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రతి ఒక్కరూ తమ ప్రాంతాలలో ఎవరైనా బాలకార్మికులను పెట్టుకున్న,బిక్షాటన చేయించిన కర్మాగారాలు ఇతర చోట్లలో పనిలో పెట్టుకున్న వెంటనే పోలీస్ అధికారులకు డైల్ 100కి గాని సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.అనంతరం ఆపరేషన్ స్మైల్ -ఎక్స్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క అధికారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎల్ఓ శ్రీనివాస్ రావు,డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ వెంకటేశం,సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ బాలస్వామి,ఐటిసిటి ఇన్స్‌పెక్టర్ రవి కుమార్,డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రాజు,ఎస్ఐలు ,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో 5 టన్నుల స్క్రాప్ వేలం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్‌లో పనికిరాని తుక్కును గురువారం వేలం వేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని కమ్యూనిటీహాలులో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సమక్షంలో అధికారులు స్క్రాప్ వేలం వేశారు. దాదాపు 5 నుంచి 6 టన్నుల తుప్పును వేలం వేయగా హైదరాబాద్ ముషీరాబాద్ బోలక్‌పూర్‌కు చెందిన అతర్ మొహియుద్దీన్ అత్యధికంగా కిలోకు రూ.91లు పాడి దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేశ్‌కుమార్, కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, ఇంజనీరింగ్ సిబ్బంది గణేశ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, నాయకులు ఎండి.సిరాజుద్దీన్, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## హోర్డింగ్‌లపై హెచ్‌ఎండిఏ కమిషనర్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలో హెచ్‌ఎండిఏ సేకరించిన స్థలంలో నిర్మించిన హోర్డింగ్స్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ హెచ్‌ఎండిఏ కమీషనర్ దానకిషోర్‌కు ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ఔటర్‌రింగ్‌రోడ్డు యంనంపేట్ చౌరస్తాలో హెచ్‌ఎండిఏ గతంలో సేకరించిన స్థలాలకు సంబంధించిన భూబాధితులకు నష్టపరిహారం చెల్లించగా వారు నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా రాత్రికి రాత్రే మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అతని అనుచరులతో కలిసి భారీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. హోర్డింగ్స్‌లను వ్యాపార సంస్థలకు, ఇతర అద్దెకు ఇస్తూ డబ్బులు దండుకుం టున్నారని పేర్కొన్నారు. ఏలాంటి నిబంధనలు పాటించకుండా ఏర్పాటు చేసిన ఈభారీ హోర్డింగ్‌తో వాహనదారులకు, పాదచారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అక్రమ హోర్డింగ్‌లపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

## డ్రైనేజీ పైపులైన్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన



డ్రైనేజీ పైపులైను పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నల్లకుంట డివిజన్, సంజయ్‌గాంధీ నగర్‌లో కార్పొరేటర్ యాకర అమృతతో కలిసి రూ. 16 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ లైన్‌కు గురువారం శంకుస్థాపన చేశారు. నాణ్యతా లోపాలు లేకుండీ వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వనం రమేష్, డివిజన్ ప్రెసిడెంట్ మేడి ప్రసాద్, వాటర్‌వర్క్స్ మేనేజర్ షకీర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అంబర్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో కార్పొరేటర్ పద్మ వెంకట్‌రెడ్డితో కలిసి 11 మందికి కళ్యాణలక్ష్మి, మరో 40 మందికి షాదీముబారక్ ఒక్కక్కరికి రూ. 1,00,116 చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భిక్షపతి, అధికారులు పాల్గొన్నారు.

### కంటోన్మెంట్ ఫుట్‌బాల్ క్రీడాకారులకు జాతీయ స్థాయిలో ప్రత్యేకత : జంపనప్రతాప్



తిరుమలగిరి పుట్‌పాత్ క్రీడాకారులను ప్రశంసిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** ఫుట్‌బాల్ క్రీడకు అత్యంత ప్రజాదారణ పొందిందని, పూర్వ వైభవం పొందిన ఫుట్‌బాల్ క్రీడను మరింత అభివృద్ధిపర్చేందుకు యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ నిర్వహించడం అభినందనీయమని కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంప నప్రతాప్ తెలిపారు. తిరుమలగిరి ఫుట్‌బాల్ క్రీడా మైదానంలో కొనసాగుతున్న సీఎం కప్ క్వార్టర్ ఫైనల్ పోటీలను ఆయన ప్రారంబించారు. ఈసందర్బంగా జంపన మాట్లాడుతూ కంటో న్మెంట్ నుంచి ఎంతో మంది ఫుట్‌బాల్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ ఒలింపిక్ క్రీడల్లో ప్రాతినిధ్యం వహించి పేరు ప్రఖ్యాతలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ క్రీడాకారులు అలీమ్‌ఖాన్, రేమండ్, హెడ్‌వర్డ్,మైఖేల్ అబ్రహం, షాదిక్ హుసెన్ తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్‌కు అభినందనలు తెలిపిన నర్సింహముదిరాజ్

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వ చంద్రశేఖర్ రావు (కేసిఆర్), గురువారం స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేసిన తరువాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన జిహెచ్ఎంసి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్ కేసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### స్కిల్డ్ డెవలప్‌మెంట్‌లో ప్రతిభకనబర్చి అభివృద్ధి చెందాలి : కావ్యకిషన్‌రెడ్డి



మోండా డివిజన్‌లో శిక్షణ పొందిన మహిళలకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న కావ్య కిషన్ రెడ్డి, కార్పోరేటర్ కొంతం దీపిక

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** మహిళలు వివిధ వృత్తులలో ప్రతిభకనబర్చి మరి కొందరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని ఏబి.వి.పౌండేషన్ చైర్‌పర్సన్ కావ్య కిషన్ రెడ్డి తెలిపారు. మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో ఈస్ట్ మారేడ్‌పల్లిలో 2022 నుంచి నిర్వహిస్తున్న ఉచిత మహిళా స్కిల్డ్ సెంటర్‌లో శిక్షణ పొందిన 8వ బ్యాచ్ మహిళలకు ప్రశంసపత్రాలను ఆమె చేతుల మీదుగా అందజేశారు. 3 నెలల పాటు మహిళలకు ఉచితంగా టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ కోర్సులు నిర్వహించి ప్రయోజకులుగా చేసేందుకు కార్పోరేటర్ దీపిక చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు.

## విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి

### -ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు



సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

ఫిబ్రవరి 3వ తేదీన కెటిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొననున్న బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి సంబంధించిన ఏర్పాట్ల పర్యవేక్షణ నిమిత్తం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం సమావేశం జరగనున్న కూకట్‌పల్లి ఎన్‌కెఎన్ఆర్ గార్డెన్‌లో పర్యటన చేశారు. బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరాతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను కార్యకర్తల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన ఏర్పాట్లు సవ్యంగా జరిగేటట్లు చూడాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్న ఈ సమావేశానికి కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళల నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం అదృష్టం

**-రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం బాధ్యతారాహిత్యం**

**-బేగంపేట టీటీఐ ఏసీపీ శంకరరాజు**



ట్రాఫిక్ స్లోగన్స్ ఉన్న పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏసీపీ శంకరరాజు తదితరులు.

**బేగంపేట ఫిబ్రవరి 1,ప్రభాతవార్త**

దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం అదృష్టం అని,రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం మాత్రం బాధ్యతా రాహిత్యం అని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు.గురువారం సికింద్రాబాద్ కాలేజ్ ఆఫ్ ఎయిర్ వార్ఫేర్ సిబ్బందికి బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీటీఐ ఏసీపీ శంకరరాజు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే రూ 10వేలు జరిమానా,లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించనున్నట్లు తెలియజేసారు. 2023 సంవత్సరంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన సుమారు 1800మందికి వారి భార్య, తల్లి దండ్రుల సమక్షంలో బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్‌లో కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.అతివేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరమన్నారు.రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలన్నారు.అతివేగం,ర్యాష్ డ్రైవింగ్ మనతో పాటు ఇతరులకు ప్రమాదాలను తెచ్చిపెడుతుందని వాహనదారులు గుర్తించాలన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వాహనదారులు తప్పక నిబంధనలు పాటించాలంటూ పోస్టర్లను వారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో 100మంది సిబ్బందితో పాటు మహంకాళీ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఉపశంకర్,ఆర్ఎస్సై శ్రీధర్,శ్రీకృష్ణ,పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై వ్యక్తిగత విమర్శలు తగదు : యునైటెడ్ పూలే ఫ్రంట్ నేతలు



ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న నాయకులు

**హైదరాబాద్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మాజ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ ఉద్యమిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై సిఎం, మంత్రులు చేసిన విమర్శలను ఖండిస్తున్నామని యునైటెడ్ పూలే ఫ్రంట్ తెలిపింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు రాజారామ్ యాదవ్, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిసివిద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డా.ఎల్చల దత్తాత్రేత తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రులు విగ్రహం ఏర్పాటు చేస్తారా..లేదా అని చెప్పకుండా విమర్శలు చేయడం తగదన్నారు. ఇలాగే విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.అలాగే అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటు కోసం ,బిసి హక్కుల సాధనకు ఎమ్మెల్యే కవిత ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని అలాగే ఈనెల రెండోవారంలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించబోతున్నామని తెలిపారు. పూలేవిగ్రహం విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఏప్రిల్11లోపు అసెంబ్లీలో విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు బొల్లశివ శంకర్, గౌతం ప్రసాద్, సంచార జాతుల సంఘం అధ్యక్షులు కోలా శ్రీనివాస్, యుపిఎఫ్ నగర అధ్యక్షులు ఆలకుంట్ల హరి, దోగుంట్ల నరేష్, అశోక్‌యాదవ్, చింత మహేష్‌కుమార్, అర్జున్, అనిల్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ టవర్ నిర్మాణాన్ని ఆపాలంటూ ధర్నా

**- రేడియేషన్‌తో ప్రజల ప్రాణాలకు ముప్పు అంటున్న స్థానికులు**



హైదర్షాకోట్‌లో సెల్‌ఫోన్ టవర్ నిర్మాణంను ఆపాలని ధర్నా చేస్తున్న స్థానిక ప్రజలు.

**నార్సింగి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యంను హననం చేసే సెల్‌ఫోన్ టవర్‌ను జనావాసాల మధ్య నిర్మంచవద్దంటూ బండ్లగూడ కార్పోరేషన్ హైదర్షాకోట్‌లో స్థానికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. హైదర్షాకోట్‌లోని జెండా చౌరస్తా వద్ద ఉన్న ఓ ఇంటిపైన భారీ సెల్‌ఫోన్ టవర్‌ను నిర్మాణం చేస్తున్నారు. ఇక్కడ సెల్ పోన్ టవర్ పెట్టవద్దని, ఆ టవర్ నుంచి వెలువడే రేడియేషన్ వలన ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని స్థానికులు నిర్మాణందారులకు సూచిం చారు. స్థానికుల సూచనలను లెక్క చేయకుండా తమకు అన్ని రకాల అనుమ తులున్నాయని, ఇక్కడే టవర్ నిర్మిస్తామని, ఎవరు అడ్డుకుంటారో చూస్తా మంటూ మొండిగా టవర్ నిర్మాణం పనులు ప్రారంభించారు. ఇది తెలుసు కున్న స్థానికులు పెద్ద ఎత్తున గుమిగూడి రోడ్డుపై బైఠాయించారు. వాహనాల రాకపోకలను స్థంబింపచేశారు. బండ్లగూడ మేయర్ మహేందర్‌గౌడ్, కమీష నర్ శరత్‌చంద్రలకు ఫోన్‌లు చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. సెల్‌ఫోన్ టవర్ నిర్మాణంను ఆపివేయాలని కోరారు. ప్రజల ఆందోళనను దృష్టిలో ఉంచుకొని మేయర్ మహేందర్‌గౌడ్ ఆ టవర్ పనులు ఆపించి వేస్తా మని హామీనిచ్చారు. వాహనాల రాకపోకలు స్థంబింపచేయడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి వచ్చి మున్సిపల్ కమీషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సెల్‌పోన్ టవర్‌కు ఇచ్చిన అనుమతులు రద్దు చేస్తామని, ఇప్పుడు పనులు ఆపివేయాలని సూచించామని కమీషనర్ ఇన్‌స్పెక్టర్‌కు వివరించారు. దీంతో ఇన్‌స్పెక్టర్ వెంటనే పనులు ఆపివేయిం చారు. అధికారుల స్పందన పట్ల స్థానికులు సంతోషంను వ్యక్తం చేస్తూ, ఆం దోళనను విరమరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు రాంప్రసాద్, దయాకర్, ప్రేమ్, విష్ణు, ప్రసాద్, పెంటయ్య, వెం కటేష్, ధన్‌రాజ్, రాజు, విజయ్, మిట్టు,కుమార్,హరీష్‌గౌడ్ పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ దొంగలను పట్టుకున్న పోలీసులు

**బేగంబజార్, ఫిబ్రవరి 1ప్రభాతవార్త:** ద్విచక్రవాహనంపై వచ్చి సెల్‌ఫోన్ లాక్కుని ఉడాయించిన ఇద్దరు సెల్‌ఫోన్ దొంగలను అబిడ్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుంచి ఒక సెల్‌ఫోన్,నెంబర్ ప్లేట్‌లేని ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహారాజు కథనం ప్రకారం..యాకుత్‌పురా ఇమ్లీబన్ ప్రాంతానికి చెందిన ఇబ్రహీం షేక్‌రసూల్‌ఖాన్ (23).హాఫీజ్‌బాబానగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ అక్బర్ అలీఖాన్‌రజ్వీ(30)లు సెల్‌ఫోన్ దొంగలించితప్పించుకు తిరుగుతున్నారు. రామకృష్ణ థియేటర్ సమీపంలోని కృపా టిఫిన్‌సెంటర్ వద్ద అనుమానంతో తచ్చాడుతుండగా పోలీసులు అనుమానం వారి పట్టుకుని విచారించగా చేసిన నేరాన్ని అంగీకరించారు.వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.గతంలో ఇబ్రహీం షేక్ రసూల్‌ఖాన్‌పై పలు కేసులు ఉన్నట్లు తెలిపారు.ఈ కేసును అదనపు ఇన్‌స్పెక్టర్ కె.నర్సింహ్మా,డిఎస్ఐ గౌరేందర్‌గౌడ్ దర్యాప్తు చేస్తున్నారు.అంతేకాకుండా సెల్‌ఫోన్,ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## అత్యాచారం కేసులో పండ్ల వ్యాపారికి 20 సంవత్సరాలు జైలు శిక్ష

**చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త :** మైనర్ బాలిక అత్యాచారం కేసులో ఓ పాతబస్తీ పురానాపూల్‌కు చెందిన పండ్ల వ్యాపారికి 20 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ నాంపల్లి పన్నెండువ అడిషనల్ మెట్రోపాలిటన్ కోర్టు పోక్సో కేసుల విచార ణ ప్రత్యేక న్యాయమూర్తి టి.అనిత తీర్పు వెలువరించారు.నింధితుడికి 6 వేల రూపా యల జరిమానాతో పాటు బాధిత కుటుంబానికి 7 లక్షల రూపాయల పరిహారం చె ల్లించాలని ప్రత్యేక న్యాయమూర్తి టి.అనిత ఆదేశించారు.హుస్సే నీఆలం ఇన్‌స్పెక్టర్ సురేందర్ కథనం ప్రకారం...పాతబస్తీ పురానాపూల్ పార్ధివాడకు చెందిన ప్రకాష్ (52) వృత్తి రీత్యా పండ్ల వ్యాపారి.గత సంవత్సరం జనవరి నెలలో పండ్ల వ్యాపారి అదే బస్తీకి చెందిన మైనర్ బాలిక (15)కు మాయ మాటలు చెప్పి అత్యాచారానికి ఒడిగట్టాడు.బాలిక ఆరోగ్యం సరిగ్గా లేకపోవటంతో అనుమానం వచ్చి తల్లి ప్రశ్నించటంతో అత్యాచారం విషయం వెలుగులోకి వచ్చింది.2023 సంవత్సరం జనవరి నెల 19వ తేదీన హుస్సే నీఆలం పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు.ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను నాంపల్లి కోర్టులో పరిశీలించిన అనంతరం నింధితుడు ప్రకాష్‌కు నాంపల్లి పన్నెండువ అడిషనల్ మెట్రోపాలిటన్ కోర్టు పోక్సో కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తి టి.అనిత బుధవారం 20 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని, అడిషన్ పిపి రాంరెడ్డి కేసుకు సంబంధించిన వాదనలు వినిపించారని హుస్సే నీఆలం సిఐ సురేందర్ తెలిపారు.

### ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



చార్మినార్ ఎసిపి రుద్ర భాస క్కర్ రుద్ర భాస్కర్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తున్న దృశ్యం

**చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త :** పాతబస్తీలో ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను చార్మినార్ పోలీసులు అరెస్ట్ చేశారు.నింధితుల వద్ద నుంచి 2,20000 వేల రూపాయల విలువ గల ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎసిపి రుద్రభాస్కర్ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.గోల్కొండకు చెందిన అబ్దుల్లా ఖాన్ (19),మహమూద్ మహ్మద్ ఖాన్ (28),మహ్మద్ ఇ మ్రాన్‌తో పాటు మరో ముగ్గురు మైనర్‌లు కలిసి చార్మినార్,సైఫాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధులలో ఐదు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేశారు.దొంగతనం చేసిన వాహనాల భాగాలను వేరు చేసి విక్రయిస్తున్నారు.కాగా పోలీసులు గురువారం కోకరివాడి వద్ద ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఐదు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అబుల్లాఖాన్,మహమూద్ మహ్మద్ ఖాన్,ఇమ్రాన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా,ముగ్గురు మైనర్‌లను జువైనల్‌కు తరలించామని ఎసిపి రుద్ర భాస్కర్ వెల్లడించారు.ఈ విలేకర్ల సమావేశంలో చార్మినార్ సిఐ చంద్రశేఖర్,డిఐ బాలస్వామి పాల్గొన్నారు.

## జంట పోటీల పోటీలకు దరఖాస్తులు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** హాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా, వైఎస్.చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదర్శజంట పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత వైఎస్ఆర్.మూర్తి వివరించారు. ఒకరికి ఒకరు తోడుగా కృష్టసుఖాలలో తోడునీడగా సామాజిక చైతన్యభావ కలిగి ఉన్నత లక్ష్యాలతో సమాజం లేదా వారి ప్రాంతంలో మంచి పనులు చేస్తున్న ఆదర్శ ఆలుమగలు ఈ పోటీలలో పాల్గొనవచ్చని, 30 ఏళ్ళ నుంచి 45 ఏళ్ళ మధ్య వయస్సు ఉన్న ఆసక్తి కల వారు 8లోగా వివరాలు పంపాలని, ఎంపికైన మూడు జంటలకు 12న సంస్థ కార్యాలయంలో బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు.

## వివేకానందనగర్ బస్తీ వాసులకు పునరావాసం కల్పించాలని డిబిఎఫ్ ఆందోళన





వివేకానందనగర్ బస్తీలో బాధితుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తదితరులు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** పేదల ఇండ్లను కూల్చిన చోటే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని దళితబహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో వివేకానందనగర్ బస్తీలో, కలెక్టరేట్ ముందు బాధితులు గురువారం ఆందోళనకు దిగారు. అనంతరం ధరణి కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌కు వినతిపత్రాన్ని అందించి చర్చలు జరిపారు. ఇళ్ళుకోల్పోయిన బాధితులకు డుబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దళితుల ఇండ్లను కూల్చివేసిన ప్రదేశంలోనే ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని, అప్పటివరకు తాత్కాలికంగా షెల్టర్‌ను ఏర్పాటు చేసి ఆహారం, మంచినీటి వసతి, పాలు పంపిణీ చేయాలని, తాత్కాలికంగా బాత్‌రూమ్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తప్పుడు కేసులు పెట్టి దళితులను వేధిస్తున్న శతాబ్ది అపార్ట్‌మెంట్ నివాసి శ్రీధర్‌రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బలవంతంగా పేదల ఇండ్లను కూల్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు, డిబిఎఫ్ నేత పులి కల్పన, బాధితులు భాగ్యలక్ష్మి, భారతమ్మ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### బస్తీవాసులను కలిసిన కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** దళితుల ఇండ్లను కూల్చివేసిన ప్రాంతాన్ని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ గురువారం రాత్రి సందర్శించి బాధితులకు అండగా భరోసా కల్పించారు. కార్పొరేటర్ వెంట బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ కూడా ఉన్నారు. బాధితులకు న్యాయం జరిగేంతవరకు తాను వెనుకాడబోయే సమస్యేలేదని అన్నారు. బాధితులకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని, ప్రత్యామ్నాయం చూపించడం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను కేటాయించే విషయంలో చర్యలు తీసుకోకపోతే దశలవారీగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కనీసం సానుభూతి కూడా లేకుండా దళితులుంటున్న ఇళ్ళను కూల్చివేసి ఆ కుటుంబాలను రోడ్డుపాలు చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు ఆనంద్‌రావు తదితరులున్నారు.

### వినియోగదారులకు మెరుగైన భద్రతను అందిస్తుంది

**శామీర్‌పేట ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** ప్రముఖ ఎయిర్ కంప్రెషర్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఈఎల్‌జీఐ ఎక్విప్‌మెంట్స్ పీజీ550-215 అనే సరికొత్త ట్రాలీ మౌంటెడ్ పోర్టబుల్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్‌ను ఆవిష్కరించింది.జేఈఈసీసిలో జరుగుతున్న ఇండియా స్టోన్ మార్ట్ 2024 12వ ఎడిషన్‌లో దీన్ని పరిచయం చేసింది.ఇది మెరుగైన భద్రత విశ్వసనీయత అందించనున్నట్లు వెల్లడించింది.

## మట్టి,ఇటుక ఆంక్షలు విధించకూడదు

**-వాహన చోదకుల డిమాండ్**

**అడ్డగుట్ట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** పగటి వేళల్లో మట్టి, ఇసుక,ఇటుకల చిన్న చిన్న వాహనాలను తరలించేందుకు అనుమతించకపోవడాన్ని నిరసిస్తూ అడ్డగుట్ట, ఆజాద్ చంద్రశేఖర్ నగర్‌కు చెందిన అడ్డ వాహనదారులు గురువారం నిరసన తెలుపుతూ వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. తమ వాహనాలు రాత్రివేళల్లో తిరుగాలని,పగటి వేళల్లో తిరగకూడదని పోలీసులు విధించిన ఆంక్షలను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.

### ఫ్లెక్సీలు చింపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-కాంగ్రెస్ నేతల డిమాండ్**

**అడ్డగుట్ట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో శతచండి యాగ మహోత్సవాలను పురస్కరించుకొని సనత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నేతల అధ్వర్యంలో ఎల్లమ్మ అమ్మవారి ఫ్లెక్సీలను ఓర్వలేక కొందరు నాయకులు చింపివేసినందుకు గురువారం సనత్ నగర్ పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన చేశారు. తమ ఫ్లెక్సీలను చింపివేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డూ, సలీమ్‌ఖాన్, కృష్ణకుమార్, రాజరాజేశ్వరీ, సవిత తదితరులు పాల్గొన్నారు.

### కేసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే లాస్య



కేసిఆర్‌కు అభినందనలు తెలుపుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గజ్వేల్ నియోజకవర్గం శాసన సభ్యునిగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కేసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరిశ్‌రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్,సబిత ఇంద్రారెడ్డి, మల్లారెడ్డిలను కలిసి అభినందనలు తెలిపారు.

### సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా

**-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్‌గౌడ్**

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తూ ఉంటానని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీష్‌గౌడ్ పేర్కొన్నారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్, బాగ అంబిర కాలనీలో గురువారం పర్యటించి స్థానికంగా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలు ప్రభుత్వం మధ్య సమస్యలను తీర్చే వారధిగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నల్ల సంజీవరెడ్డి, రఘునందన్‌రెడ్డి, వీరేందర్‌గౌడ్, సత్యంగౌడ్, వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పోరేటర్ బాషిపాక నాగమణి యాదగిరి, విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్, మురళి, యాదన్న, ప్రవీణ్, మహేందర్, దుర్గారాణి తదితరులు పాల్గొన్నారు.

### జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం కార్యవర్గం నియామకం

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

జగద్గిరిగుట్ట సగర (ఉప్పర) యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షులుగా మోదల మురళి సాగర్, ప్రధాన కార్యదర్శిగా చిలుక చంద్రశేఖర్ సాగర్, కోశాధికారిగా బీసం సంపత్ సాగర్, గౌరవ సలహాదారులుగా ఆస్కాని శ్రీనివాస్ సాగర్ (రాచాల) కే. శేఖర్ సాగర్, ఆర్. చంద్రమోహన్ సాగర్, గిన్నె ప్రవీణ్ సాగర్‌లు ఎన్నికయ్యారు.

### గీతాంజలి ఒలంపియాడ్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల ధర్నా..

**కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో గల గీతాంజలి ఒలంపియాడ్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. గీతాంజలి పాఠశాల నుండు వేరే పాఠశాలకు మారే విద్యార్థులకు విద్యాసంస్థల నిర్వాహకులు టీసి ఇవ్వడానికి నిరాకరిస్తున్నట్లు వారు ఆరోపించారు. టీసి ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే నిరాకరించడమే కాకుండా తల్లిదండ్రుల పట్ల పరుష పదజాలంతో పాఠశాల యాజమాన్యం దుర్భాషలాడుతోందని ఆరోపించారు. ఈ విద్యా సంవత్సరానికి పూర్తిస్థాయిలో ఫీజు చెల్లించినప్పటికీ వేరే పాఠశాల మారేందుకు టీసి అడిగితే డబ్బులు కడితేనే టీసి ఇస్తామంటు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గీతాంజలి ఒలంపియాడ్ హై స్కూల్‌పై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 4న వేదాచలం శ్రద్ధాంజలి సభ

**గన్‌ఫౌండ్రి, ఫిబ్రవరి1ప్రభాతవార్త:** ప్రగతి మహా విద్యాలయ పూర్వ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.టి వేదాచలం శ్రద్ధాంజలి సభను ఈనెల 4వ తేదిన కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థులు ప్రకాష్‌గుప్త,బంగారు సుధీర్‌కుమార్,గద్దం శ్రీనివాస్‌యాదవ్‌లు తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ ఎస్.టి.వేదాచలం,విద్యార్థులతో మమేకమై విద్యార్థులు,ఎంచుకున్న గమ్యాన్ని సాధించేందుకు ఆయన ఎందో పాటు పడ్డారని కొనియాడారు.గతనెల 12వ తేదిన మృతి చెందినడాక్టర్ వేదాచలం సంస్మరణ సభను కళాశాలలో ఆడిటోరియంలో నిర్వహించేందుకుగాను యాజమాన్యం పూర్వ విద్యార్దులునిర్ణయించడం జరిగిందన్నారు.ఈసంస్మరణ సభకు పూర్వవిద్యార్థులు,అధికసంఖ్యలోపాల్గొనవల్సిందిగా కోరారు.

### అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోండి : చిరుమర్తి రాజు

**వివేకానంద నగర్ కాలనీ, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త**

అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని చిరుమర్తి రాజు డిమాండ్ చేశారు. గురువారం వివేకానంద నగర్ డివిజన్ సప్తగిరి కాలనీలోని గీతాంజలి ఒలంపియాడ్ స్కూల్ ముందు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా ప్రశ్నించిన తల్లిదండ్రులపై దురుసుగా వ్యవహరిస్తున్న స్కూల్ యాజమాన్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరింపులకు పాల్పడుతున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యా సంవత్సరానికి సంబంధించిన పూర్తి ఫీజు చెల్లించినప్పటికీ వేరే పాఠశాలలో చేర్పించేందుకు టీసి అడిగితే మరిన్ని డబ్బులు కడితేనే టీసి ఇస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ప్రముఖ సాహితీవేత్త గోవిందరాజు రామకృష్ణారావు కన్నుమూత

**నాంపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ప్రముఖ రచయిత, నాటకకర్త, అనువాదకుడు, సాహితీవేత్త గోవిందరాజు రామకృష్ణారావు గురువారం హైదరాబాదులో కన్నుమూశారు. 1929లో కృష్ణాజిల్లా కాజాలో జన్మించిన 95 సంవత్సరాల రామకృష్ణారావుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. భార్య ఈమధ్యనే మరణించారు. ఆయన 1950లో మద్రాసులో అనువాదకునిగా ఔద్యోగిక జీవితం ప్రారంభించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అధికార భాషా సంఘం కార్యదర్శిగా, అనువాదశాఖ సంచాలకుడిగా విశేష సేవలందించారు. 1981లో మహాకవి డా. సి.నారాయణరెడ్డి అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా పదవీ స్వీకారం చేసింది మొదలు సినారె సార్వత్రిక విశ్వవిద్యాలయం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక మండలి అధ్యక్షుడుగా, రాజ్యసభ సభ్యుడుగా, సారస్వత పరిషత్తు అధ్యక్షునిగా వివిధ హోదాల్లో సేవలందించినా గోవిందరాజు రామకృష్ణారావు ప్రత్యేక అధికారిగా సినారె వెంటనే ఉన్నారు. కథలు, నవలలు, నాటకాలు, బాల సాహిత్య రచనలు, అనువాద రచనలు వెలువరించారు. రామకృష్ణారావు పలువురు సాహితీవేత్తలు సంతాపం తెలిపారు.శుక్రవారం అంబర్‌పేట స్మశానవాటికలో అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుమారుడు రామారావు తెలిపారు.



పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసి శాలువా కప్పి సత్కరించిన ఎంపీపీ.వైయస్ఆర్, సర్పంచ్ కావేరి

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి: ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** గ్రామాన్ని పరిశుభ్రం గా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని ఎంపీపీ వై.సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బందిని గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎంపీపీ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ పదవీకాలం పూర్తి కావ డంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండే విధంగా నిరంతరం శ్రమించిన పారిశుద్ధ్య కార్మికుల సేవలు గుర్తించిన సర్పంచ్ కావేరి వా రికి కొత్త దుస్తులు పంపిణీ చేసి, శాలువా కప్పి, పూలమాల వేసి పూలు చల్లి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిబ్బంది సేవలు కొనియాడదగినవని అన్నారు. కరోనా సమయంలో సైతం వారి ప్రాణాలు పణ్ణంగా పెట్టి ప్రజలకు సేవ లు అందించారని అన్నారు. భవిష్యత్తులో సైతం పంచాయతీ పారి శుద్ధ్య సిబ్బందికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బస్వ రాజు, సత్యనారాయణ రెడ్డి, గుండె నరేశ్, గుమ్మడి ప్రవీణ్, బాల కృష్ణ, సురేశ్, రాము, బిల్ కలెక్టర్ ఆనంద్, కంప్యూటర్ అసిస్టెంట్ రేణుక పారిశుద్ధ్య సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్ ఆరోగ్యం మరింత మెరుగుపడాలని తిరుమల వెంకన్నకు మొక్కులు చెల్లింపు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** తెలంగాణ తొలి మాజీ ముఖ్య మంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆరోగ్యం మరింత మెరుగుపడి ఆయన ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుతూ శంకర్‌పల్లి మండల బిఆర్ ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ రంగయ్యగారి శ్రీనివాస్ తిరుమల తిరు పతి దేవస్థానంలో మొక్కు తీర్చుకున్నారు. కెసిఆర్ ఆరోగ్యం మెరుగు పడి గురువారం ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సం దర్భంగా తిరుమల వెంకన్నకు మొక్కులు చెల్లించుకున్నానని రంగ య్యగారి శ్రీనివాస్ వివరించారు. ఆయన ఆరోగ్యం మరింత మెరు గుపడి తిరిగి ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.

## మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోం

### మత్స్య సహకార సంఘం నాయకుల హెచ్చరిక



నర్సప్పగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నమత్స్య సంఘకార సంఘం నాయకులు

**నందిగామ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** చెరువులను నమ్ముకుని రాత్రి పగలు కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్న మత్స్యకార్మికుల మనోభావాలు దెబ్బతీస్తే చూస్తూ ఊరు కునే ప్రసక్తే లేదని నందిగామ మండల మత్స్య కార్మిక సంఘం నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. గురువారం నందిగామ మండల నర్స ప్పగూడ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నందిగామ మత్స్య సంఘం నాయకులు గడ్డమీది యాదయ్య నరసప్పగూడ అధ్యక్షుడు కొడిచెర్ల యా దయ్య నరసప్పగూడ అధ్యక్షుడు కోటి చెర్ల యాదయ్య మేకగూడ అధ్యక్షుడు బండారి రాజుముదిరాజ్‌లు మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ ఆఫీసర్లు మధ్యవర్తిత్వంలో ఉన్నతాధికారులు డబ్బులు వసూలు చేస్తూన్నారని తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపు తున్న వారి భరతం పట్టేరోజు దగ్గర పడ్డాయి అన్నారు. సం ఘాల ను అబ్బందులకు గురి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రచా రం చేయడంలో నిజం లేదన్నారు. వ్యక్తిగత స్వార్థ ప్రయోజ నాల కోసం కొందరు కావాలని ఉద్దేశపూర్వకంగా ప్రగతి పథంలో పయ నిస్తున్న మత్స్యసహకార సంఘాల అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు పునరావృతమైతే చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరిం చారు. ఈ సమావేశంలో చేగూరు మత్స్య సహకార సంఘం అధ్యక్షు డు రవి నర్సప్పగూడ మత్స్య సహకార సంఘం కార్యదర్శి నీరటి అశోక్ మత్స్యశాఖ మాజీ అధ్యక్షుడు నర్సింలు మత్స్యశాఖ డైరెక్టర్ రవీందర్ నాయకులు చందర్‌గుండాల నరేందర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పదవీ ఉన్నాలేకున్నా ప్రజలతో ఉంటాం

### వీడ్కోలు సమావేశంలో సీతారాం



అప్పారెడ్డిగూడంలో వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామానికిచెందిన ఎదిరే అనిత సత్యనారాయణ దంపతులు

**నందిగామ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** పదవి ఉన్నాలేకున్నా ప్రజలతో ఉంటాం యథావిధిగా సేవలందిస్తామని నందిగామ మండలం అప్ప రెడ్డిగూడ కాంగ్రెస్‌సీనియర్ నేత గ్రామ ఉపసర్పంచ్ సీతారాం స్పష్టం చేశారు. గురువారం నందిగామ మండలం అప్పరెడ్డిగూడ గ్రామపం చాయతీ పాలకవర్గం సభ్యులను గ్రామానికి చెందిన ఎదిరే అనిత సత్యనారాయణ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈవేడుకోలు సమావేశంలో సన్మాన గ్రహీతలు వార్డు సభ్యులు ప్రశాంతి సురేష్ మంచిర్యాల ప్రభాకర్ భార్గవి బండిలింగం కమలమ్మ అబ్బేకృష్ణ మంజుల నర్సింలు ప్రతాప్ తదితరులు ఉన్నారు.

### ఆలయ నిర్మాణం కోసం స్థలదాతలు ముందు రావడం సంతోషం

#### దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పాండు

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** కోట్‌పల్లిలో నూతనంగా అయ్య ప్ప దేవాలయ నిర్మాణం కోసం నాల్గురు దాతలు ముందుకు వచ్చి స్థలాన్ని దానంగా ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని నూతన దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పతాంగె పాండు అన్నారు. గురువారం నాడు దేవాలయ కమిటీ ఏర్పాటు అనంతరం అయన మాట్లాడారు. ఇందులో కందూరి శివకుమార్‌రెడ్డి, డి, వెంకట్‌రెడ్డి, రావులపల్లి శేఖర్‌రెడ్డి, ఎన్నారం బసవలింగం, దేవాలయ నిర్మాణం కోసం స్థలాని దానంగా ఇవ్వడం జరిగిందని అయన పేర్కొన్నారు,

### నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మొయినాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** కపిల్ ఆగ్రో ఫీడర్, వెంకటాపూర్ ఫీడర్ పరిధిలో ఈ నెల 2వ తేదీ శుక్రవారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం కలుగుతుందని మొయినాబాద్ విద్యుత్ ఆపరే షన్స్ ఏఈ బానోత్ హాము గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా వెంటాపూర్, చాకలిగూడ, కపిల్ ఆగ్రో ఫామ్ ప్రాం తాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొ న్నారు. ఆయా గ్రామాల్లోని ఇళ్లకు, ఫామ్ హౌస్‌లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.



విద్యార్థులను సన్మానిస్తున్న కరస్పాండెంట్ జిల్లెల సుజాత సుదర్శన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం

## టాలెంట్ టెస్టులో లిటిల్‌స్కాలర్స్ విద్యార్థుల ప్రతిభ

**ఆమనగల్లు, ఫిబ్రవరి01, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని లిటిల్‌స్కాలర్స్ హైస్కూల్ విద్యార్థులు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ చాటి విజేతలుగా నిలిచారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మండల స్థాయి చెకుముకి టా లెంట్ టెస్టును నిర్వహించారు. 8.9.10 పదవతరగతి విద్యార్థులకు పోటీలు నిర్వ హించగా వివిధ పాఠశాలల నుండి తరగతికి ముగ్గురు చొప్పున పోటీలో పాల్గొన్నా రు. ఈపోటీలో లిటిల్‌స్కాలర్స్ హైస్కూల్ విద్యార్థులు జి.నితీష్, దీక్షిత్‌రెడ్డి, ఎం, శృతిలు విశేష ప్రతిభ చాటి ప్రథమ స్థానంతో విజేతలుగా నిలిచారు. అలాగే ఫిబ్ర వరి 4న తుర్కయంజాల్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీలో వీరు అర్హత సాధిం చారు. కాగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జిల్లెల సుజాత సుదర్శరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ప్రత్యేకంగా అభినందించారు. చైర్మన్ చుక్క అల్లాజీగౌడ్, అకాడమిక్ అడ్వయింజర్ జిల్లెల సుదర్శ న్‌రెడ్డి, డైరెక్టర్ సిహెచ్ సావిత్రి, ప్రిన్సిపాల్ ఈర్లపల్లి శ్రీశైలం, ఉపాధ్యాయులు గజ్జ యాదయ్య, ఎ.శ్రీరా మ్, చలమంద, ఆయూబ్, రేవతి, రమాదేవి, నవ్య, స్వప్న తదితరులు ఉన్నారు.

## టీ తాగుతూ గుండెపోటుతో వ్యాపారి మృతి

**ఆమనగల్లు, ఫిబ్రవరి01, ప్రభాతవార్త:** దుకాణంలో టీ తాగుతూ గుండెపోటుకు గురైన ఓవ్యాపారి అకాల మరణం సంఘటన ఆమనగల్లు పట్టణంలో ఒకటి చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే...ఆమనగల్లు పట్టణంలోని వెంకటేశ్వరకాలనీకి చెం దిన మహ్మద్ మోహీజ్(50) మేయిన్‌రోడ్డుపై రెండు దశాబ్దాలుగా కిరాణం నడు పుతూ కుటుంబాన్ని నడుపుతున్నాడు. కాగా ఎప్పటిలాగే గురువారం మోహీజ్ కిరా ణం దుకాణం తెరిచాడు. మధ్యాహ్నం దుకాణంలో టీ తాగుతూ ఒక్కసారిగా కూర్చి లోనే కుప్పకూలాడు. వెంటనే వైద్య నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో కన్నుమూసాడు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మో హీజ్ అకాల మరణానికి స్థానిక వర్తక సంఘం సంతాపం ప్రకటించి, అంత్యక్రియల సమయంలో దుకాణాలు బంద్ పాటించి నివాళులు అర్పించారు.

## పంచాయతీల ప్రత్యేకాధికారులు వీరే....

**ఆమనగల్లు, ఫిబ్రవరి01, ప్రభాతవార్త:** సర్పంచుల పదవికాలం ముగిసిపోవడంతో ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ఒక అధికారి చొప్పున ప్రత్యేకాధికారులను నియ మించింది. ఈమేరకు ఆమనగల్లు మండలంలోని 13 గ్రామపంచాయతీలకు ప్రత్యే కాధికారులు నియమింపబడ్డారు. పంచాయతీల వారీగా ఆకుతోటపల్లి లలిత (తహ శీల్దార్), మంగళపల్లి ఏ. వినోద్‌కుమార్ (డిప్యూటీ తహశీల్దార్) మేడిగడ్డ ఈ. శ్రీలత (ఏఎస్ఓ) శెట్టిపల్లి బి. శివప్రసాద్ (ఎంపిఓ), పోలెపల్లి పి. శివతేజ (ఏఈఓ) కోనా పూర్ మీనాక్షి (ఏఈఓ) సీతారాంనగర్‌తండా కె. కృష్ణయ్య (ఏఈపిఆర్) చెన్నంపల్లి అభిషేక్ (ఏఈఈపిఆర్) చింతలపల్లి కె.పార్వతి (ఐసీడీఎస్) సింగంపల్లి ఎం. శరత్ ఏఈఈ (ఆర్‌డబ్ల్యుఎస్) శంకర్‌కొండతండా కె,రాణి (ఏఈఓ) కొత్తకుంటతండా బి.తిరుపతయ్య (ఏఈ)లను ప్రభుత్వం నియమించింది.

## లారీ ఢీ కొట్టడంతో బీటెక్ విద్యార్థినికి తీవ్ర గాయాలు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త:** ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినికి లారీ ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయాలైన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీ స్స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని యంనంపేట్ శ్రీ నిధి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువు తున్న హర్షిత ( 20 ) కళాశాల ముగిసిన అనంతరం రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీ కోట్టింది. దీంతో యువతి కాళ్లపై నుండి లారీ వెళ్లగా తీవ్రంగా గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఆపస్మారక స్థితికి చేరుకున్న యువతిని చికిత్స నిమిత్తం నగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. యువతి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీతో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రభుత్వ,ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువు తున్న ఎస్సీ,ఎస్టీ,బిసి ,మైనార్టీ దివ్యాంగ విద్యార్థుల నుండి 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రిమెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....సంబంధిత పాఠశాల ప్రిన్సిపాల్స్,ప్రధానోపాధ్యాయులు త మ పరిధిలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థుల వివరాలతో తెలంగాణ ఈ పాస్ వెబ్ సైట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత సంబంధిత ధ్రువపత్రాలను జిల్లా సంక్షేమ అధికారిణి,మహిళా శిశు, దివ్యాంగులు,వయోవృద్ధుల శాఖ కార్యాలయంలో అందజేయాలని,పూర్తి వివరాలకు 9502912981 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

### రామలింగేశ్వరాలయ ట్రస్టుబోర్డు సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**పూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** వికారాబాద్‌జిల్లా పూడూరు మండల కేంద్రం సమీపంలోని దామగుండం శ్రీ రామలింగేశ్వరాలయానికి పాలక మండలి(ట్రస్టుబో ర్డు) సభ్యులని యామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉపకమీషనర్, దేవాదా యశాఖ హైద్రామాద్‌వారు ఉత్తర్వులను జారీ చేశారు.ఇట్టి ఉత్తర్వు నోటీసులు జారీ చేసిన నాటి నుండి 20 రోజులలోపు ఆసక్తిగలవారు సహాయ కమీషనర్ దేవాదా య,ధర్మాదాయశాఖ రంగారెడ్డి జిల్లా కార్యాలయానికి దరఖాస్తులు అందజే యాలని సూచించారు.

## కుష్టు వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలి



నాగారం మున్సిపల్ కార్యాలయంలో కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిపిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,ఫిబ్రవరి1,ప్రభాతవార్తః** కుష్టు వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం ము న్సిపల్ కార్యాలయంలో కుష్టు వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి పట్ల ప్రజలందరూ కూడా అవగాహన కలిగి ఉండాలని వ్యాధి వచ్చిన వారి పట్ల వివక్షత చూపరాదని వ్యాధి సోకిన వారు నిర్లక్ష్యం తీసుకోకుండా దగ్గర్లోని పబ్లిక్ హెల్త్ సెంటర్ల నందు చూపిం చుకోవాలని కోరారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని తమ చుట్టు ప్రక్క ఉన్న వారికి వ్యాధి పట్ల అవగాహన చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్,కమీషనర్ రాజేందర్‌కుమార్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్,డాక్టర్లు కుమార్,సింధుజ,మేనేజర్ చంద్రశేఖర్,సూపర్‌వైజర్ చండి దేవి,ఏఎన్ఎంలు రంగనాయకమ్మ,మాధవి,శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొంగయెన్కెపల్లిని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

**దోమ,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త.** గ్రామాన్ని అన్ని విదాలుగా అబివృద్ధికి సహకరిస్తానని పర్గిఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు.మండల పరిదిలోని దొంగయెన్కెపల్లిలో ప్రజల సమక్షములోనూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం,క్రీడా ప్రాం గణంను ప్రారంబించారు.ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ దొంగయెన్కెపల్లి గ్రామాన్ని సంజీవనగర్‌గా నామకరణాన్ని అదికారికంగ చేయిస్తానని గ్రామస్తులకు హామి ఇచ్చారు.గ్రామాన్ని అబివృద్ధి జరుపుటకు తన నిదుల నుండి ప్రత్యేకంగా కెటా యించి అబివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిమన వికారా బాద్ జిల్లా వాసి కాబట్టి జిల్లాలోని అన్ని గ్రామాలు అబివృద్ధి చెందుతాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమములో మండలపరిషత్ అద్యక్షురాలు అనుసూయ,దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు విజయకుమార్‌రెడ్డి,యంపిటిసి జంగారెడ్డి, రా ములు,పిఏసిఎస్‌డైరెక్టర్ యాదవరెడ్డి,సర్పంచులు అనంతయ్య, శాంతకుమార్, దశరథ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



సిసి కెమెరాలను ప్రారంభించిన పంచాయతీ పాలకవర్గం

## నిఘానేత్రాలతో ప్రజలలో భద్రతాభావం పెరుగుతుంది

**కందుకూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో నిగానేత్రాలు (సిసి కెమరాలు) క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పిఏసిఎస్ చేర్మెన్ డి చంద్ర శేఖర్ పేర్కొన్నారు. అకులమైలారం గ్రామంలో సర్పంచ్ గొరిగె కళమ్మరాజు అద్వర్యంలో రూ 2.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను ప్రారంబించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల రాంరెడ్డి, వార్డు సభ్యులు అచ్చన మల్లయ్య, ఎడ్ల అమరేందర్‌రెడ్డి, గందు మహేందర్, తులువ మహేం దర్, బండారు సువర్ణబీరప్ప, అల్లం తిరుమలవీరేష్, పోల్కంపల్లి జ్యోతిక్రిష్ణ, వల్లవోతు తిరమలమ్మ, నాయకులు యన్ సురేందర్‌రెడ్డి, శంకరి తిరుపతయ్య, పొన్న అంజయ్య, అచ్చనపాండు, జి జంగయ్య, రావుల జంగయ్య, అండేకార్ సురేందర్, యాదగిరి, శ్రీశైలం, ప్రభాకర్, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకవర్గాల సేవలు అభినందనీయం

### జెడ్పి మాజీ ఫ్లోర్‌లీడర్ జంగారెడ్డి



సర్పంచులను సన్మానించి అభినందనలు తెలిపిన నాయకులు

**కందుకూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిలో అలుపెరుగని సేవలు అందించిన పంచాయతీ పాలకవర్గాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని జెడ్పి మాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. గురు వారం పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగింపు రోజున దెబ్బడగూడ, కందుకూరు గ్రామాల సర్పంచులను కాంగ్రెస్ పార్టీ పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిదిగా హజరై జంగారెడ్డి మాట్లాడుతు కరోన కష్టాలను అదికమిస్తునే గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పన ప్రజలకు మెరుగైన సేవ లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దెబ్బడగూడ సర్పంచ్ ఏను గు శ్రావని, కందుకూరు సర్పంచ్ సురసాని శమంతకమని లను శాలువాలతో సత్కరించారు. నాయకులు క్రిష్ణానాయక్, అందుగుల సత్యనారాయణ, వెంకట్ రాం, మహిపాల్‌రెడ్డి, రాజేష్, అమరేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## నూతన దేవాలయ నిర్మాణ కమిటీ ఏర్పాటు



కోట్‌పల్లిలో సీనియర్ గురు స్వామిగా విశ్వం పంతులచే ప్రమాణ స్వీకరణ చేస్తున్న దృశ్యం

**కోట్‌పల్లి,ఫిబ్రవరి 01, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలో నూతనంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించుట కోరకు కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని నూతన కమిటీ ప్రధాన కార్యదర్శి పతాంగె పాండు అన్నా రు. గురువారం నాడు నూతన దేవాలయ నిర్మాణ కమిటీ సమావేశం నిర్వ హించి ఇందులో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఇందులో మండలంలోని సీని యర్ గురుస్వామిగా విశ్వం పంతులుచే ప్రమాణ స్వీకరణ చేయించారు. ఇందు లో నూతన దేవాలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులుగా విశ్వం పంతులు, అధ్యక్షులుగా కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా బార్వాద్ వెంకటేశం, డాక్టర్ వెంకటేష్, రవిందర్‌గౌడ్, మహేష్‌గౌడ్, ఎన్కెపల్లి అర్థ రాంరెడ్డి, ప్రధాన కార్య దర్శిగా పతాంగె పాండు, సహ కార్యదర్శులుగా క్రిష్ణరెడ్డి, ఎన్కెపల్లి, కోత్తపల్లి నరేందర్, బార్వాద్ రాకేష్ పంతులు, లింగంపల్లి మనోహర్‌రెడ్డి, అన్నసాగర్ చౌట నవిన్ రాంపూర్ విజయేందర్‌రెడ్డి, కోశాధికారిగా డాక మహేశ్వర్‌రెడ్డి, సల హ సభ్యులు, గుజ్జరి నర్సిములు, రావిరాల అనంద్, అమర్నాథ్ పంతులు, నర్సాపూరం జగదీశ్వర్, బొజ్జ యాదగిరి, అనంత్‌రెడ్డి ఇందోల్, జంగం శ్రీశైలం, ఉప్పరి రమేష్, మహేందర్‌రెడ్డి బార్వాద్, కిషోర్‌గౌడ్, ఎన్నుకోవడం జరిగిందని అయన పేర్కొన్నారు,

## తరగతి గదుల పునఃనిర్మాణానికి చర్యలు తీసుకోవాలి



కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందిస్తున్న పాఠశాల హెచ్ఎం

**కొడంగల్,ఫిబ్రవరి 1ప్రభాతవార్త**

కొడంగల్ మండల కేంద్రంలోని సిపిఎస్ బాలాజీనగర్ పాఠశాల తరగతి గదుల పునఃనిర్మాణానికి నిధులు మంజూరీ చేసి తక్షనహే పనులు ప్రారంబించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల హెచ్ఎం,ఎస్ఎంసీ చేర్మేన్‌లు కడా ప్రత్యేకాధి కారి వెంకట్‌రెడ్డికి గురువారం వితిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని సిపిఎస్ బాలాజీనగర్ పాఠశా లలో 1 నుంచి 5వ తగతి వరకు పాఠశాల కొనసాగుతున్నదని,కానీ అక్కడి పాఠశాలలో అన్ని తరగతి గదులు పూర్తిగా శిథిలం కావడం జరిగిందన్నారు. స్దానికంగా పాఠశాల లేనందున సర్దుబాటు చేయబడిన పాఠశాలకు విద్యార్దులు రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అంతేగాక క్రమంగా విద్యార్దుల సంఖ్య కూడా తగ్గుతున్నదని తెలిపారు.విద్యార్దుల తల్లిదండ్రులు,ఎస్ఎంసీ సభ్యులు, చైర్మేన్ పాఠశాల తరగతి గదుల పునఃనిర్మాణం త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు,శిథిలావస్దలో ఉన్న గదులను కూల్చివేసి వెంటనే కొత్త గదుల నిర్మాణం చేపట్టాలన్ని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**కీసర,ఫిబ్రవరి1,ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులోని ఎస్వీనగర్ రోడ్ నంబర్ 2లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.అనంతరం చైర్మన్ మాట్లాడు తూ నాగారం మున్సిపాలిటీని ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో కోట్ల రూపా యలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.మేడ్చల్ జిల్లాలోనే నాగారం మున్సి పాలిటీని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానన్నారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కౌకుట్ల మమత,నాయకులు కౌకుట్ల క్రిష్ణారెడ్డి,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

## నందివనపర్తిలో ఉచిత వైద్య శిబిరం

**యాచారం ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఏడు వార్డు సభ్యులు కొండాపురం నాగరాజు ఆధ్వర్యంలో కామినేని ఆస్పత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు.సుమారు 200మందికిపైగా వైద్య సేవలు అందించారు.అందులో 50మందికి పైగా రోగులకు శాస్త్ర చికిత్స కోసం సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.వృద్ధులకు బిపి,షుగర్ టెస్ట్ చేశారు.సుమారు 16 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో కళ్లజోడు అవసరమైన వారికి వెయ్యి రూపాయల గల ఖర్చులో సగం 500రూపాయలు నాగరాజు వారి మిత్రులు కలిసి చెల్లించి వారికి కళ్ల అద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు.అవసరమైన వారికి మెడిసిన్ అందజేసి వారికి సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగరాజు,బిజెపి నాయకులు గోగికర్ రమేష్,పెరుమాల్ల విక్రమ్ ,గద్దం దయాకర్,మేడిపల్లి సురేందర్ శర్మ,జపాల శ్రీనివాస్,బద్రమోని సురేష్,శ్రీనాథ్,గజ్జ మధుకర్,ఎడ్ల శ్రీకాంత్,మరోజు శ్రీకాంత్,సైతాన్ బాలరాజ్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వేతన జీవులకు నిరాశ మిగిల్చిన కేంద్ర బడ్జెట్

### -ఎస్టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగారెడ్డి

**యాచారం ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** ఊరట కలిగించేలా కేంద్ర బడ్జెట్ ఉంటుందని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగిలిందని ఎస్టియూ టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండురంగారెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...గత ఏడాది ప్రతిపాదించిన కొత్త పను విధానాన్నే ఈ సారి కూడా కొనసాగిం చారు.ఎలాంటి పొదుపు ,మినహాయింపులు లేకుండా 7లక్షల వరకు ఆదాయానికి పన్ను ఉండదు.పాత విదానంలో స్లాబుల్ పెంచక పోవడం వేతన జీవులకు ఒక నెల నుండి రెండు నెలల వేతనం పన్ను రూపంలో చెల్లించాల్సి వస్తుంది.స్టాండర్ట్ డిడక్షన్ 5వేల నుండి 7వేల 500లకు పెంచడం వల ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు.

## సర్పంచ్ రమావత్ జగదీష్ నాయక్‌కు సన్మానం



తక్కలపల్లి తండా సర్పంచ్‌ని సన్మానిస్తున్న గ్రామస్తులు

**యాచారం ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని తక్కలపల్లి తండా సర్పంచ్ రామావత్ జగదీష్ నాయక్ పదవి కాలం ముగియడంతో గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జగదీష్ నాయక్ మాట్లాడుతూ...సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించడం నా చిన్న జీవితానికి ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. నా సాయశక్తుల గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశానని పేర్కొన్నారు. గడిచిన 5 సంవత్సరాల కాలంలో తెలిసో తెలియకో ఎవరికైనా ఇబ్బం దులు పెడితే మన్నించాలని నేను సహజగా అందరికి సాయం సహకా రాలు అందించాల్లని కృషి చేశానని తెలిపారు.

## బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సిఐ అశోక్



శ్రీనివాస్ రెడ్డికి పూలబొక్కె ఇస్తున్న సిఐ అశోక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** తాండూరు రూ రల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అశోక్ గురువారం ఆర్‌బిఐ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా తాండూరు ప్రాంతంలో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు కృషి చేయాలని,అందుకు తన వంతు సహకారం ఉంటుందన్నారు.ప్రజల శాంతి భద్రతల విషయం లో రాజీ పడవద్దని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## గోదుమకుంటను అభివృద్ధి చేయడానికి వార్డు సభ్యులు,ప్రజలు సహకరించారు



గోధుమకుంటలో పార్కు స్దలంలో ఏర్పాటు చేసి ప్రారంభించిన సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర,ఫిబ్రవరి1,ప్రభాతవార్తః** ఐదు సంవత్సరాల్లో గోదుమకుంట గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు అన్ని విధాలుగా సహకరించారని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు.గురువారం ఏలిఫెంట్ ఎన్‌క్లేవ్ కాలనీలోని పార్కులో, ఏలిఫెంట్ ఏ బ్లాక్ పార్కు స్దలంలో తన సొంత నిధులతో పిల్లల ఆట వస్తువులను ఏర్పాటు చేసి పార్కులో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎన్ని ఒడిదిడుకులు ఎదురైనా నాకు అండగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,వార్డు సభ్యులు,గ్రామ ప్రజల సహకారంతో కొన్ని కోట్ల రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధి చేసినందుకు నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.గ్రామ ప్రజలు తనకు సర్పంచ్‌గా గెలిపించి సేవ చేసే భాగ్యం కలిగించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి,ఎంపిటిసి మం చాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,వార్డు సభ్యులు పుట్ట బాలరాజు,చీర శేఖర్,చీర రజితశ్రీ,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథ, నాచారం పద్మ యాదగిరి గౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం,కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**మొయినాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** లాభార్జనే ధ్యేయంగా కాకుండా వ్యాపారస్తులు వినియోగదా రులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రయత్నం చేయాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికారాబాద్ ప్రాంతానికి చెందిన పబ్బె శ్రీనివాస్ మండల పరిధిలోని అజీజ్ నగర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జంక్షన్ ఫుడ్ కోర్టు (హోటల్)ను ఆయన గురువారం ప్రారం భించారు.

## తరాలు మారిన... యుగాలు గడిచిన చరిత్రలో గుర్తుండిపోయే సర్పంచ్లు మీరే

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** తరాలు మారిన... యుగాలు గడిచిన చరిత్రలో గుర్తుండిపోయే సర్పంచులు మీరు అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కేసీఆర్ మానస పుత్రిక పల్లె ప్రగతి ఫలాలు పల్లెలకు చేర్చిన అభివృద్ధి యోధులు మీరన్నారు. నర్సరీలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రగతి వనాలు, ట్రాలీలు, ట్యాంకర్లు, ట్రాక్టర్లు, వైకుంఠ దామాలు,క్రీడా మైదానాలు, రైతు వేదికలు, స్వచ్ఛ గ్రామాల సృష్టికర్తలన్నారు. సకల సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా తీర్చిదిద్దారు. నేడు ఐదేళ్ల పదవీ కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్న సర్పంచులకు, ఉప సర్పంచులకు,వార్డు సభ్యులకు అభినందలు తెలియజేశారు.

## తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం



మంత్రికి ఆహ్వానం అందజేస్తున్న నాయకులు

**షాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమని స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్,మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఉద్యమకారుల సంఘం నాయకులు నగరంలో స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్, మంత్రి కృష్ణారావు నివాసంలో వారిని కలిసి ఈనెల 4న ఆదివారం చేవెళ్ల పార్లమెంట్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞత సభకు రావాలని ఆహ్వానం అందజేశారు. ఆయనను కలిసినవారిలో కాంగ్రెస్పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామెన భీంభరత్, ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ ఇంచార్జి యాలాల మహేశ్వర్రెడ్డి,ఉద్యమకారుల ఫోరం షాబాద్ మండల అధ్యక్షులు కుమ్మరి చెన్నయ్య, చేవెళ్ల అధ్యక్షులు మల్లేష్, మొయినాబాద్ అధ్యక్షులు మహిపాల్, జేఏసీ నాయకులు సత్యానందం, సంపత్కుమార్ తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటిన నాయకులు



మొక్కలు నాటుతున్న నాయకులు

**షాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** క్రీడా ప్రాంగణం సుందరీకరణ చేసేందుకు ముందుకు వచ్చిన మైక్రోసాఫ్ట్ సేవలు అభినందనీయమని చందన్వెల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని చందన్వెల్లి గ్రామంలో క్రీడా మైదానంలో యునైటెడ్వే హైదరాబాద్ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ పరికరాలు, మైదానం సుందరీకరణ నూతనంగా ఏర్పాటు చేసి అనంతరం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడా మైదానంలో ఎంతో ఖర్చు చేసి ఓపెన్ జిమ్ పరికరాలు ఇస్తున్నారన్నారు. ప్రచారానికి పోకుండా సమాజాసేవ కోసం లక్షల రూపాయాలు ఖర్చు చేస్తున్న మైక్రోసాఫ్ట్ అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు శ్రీచందన, అజిత్, మాజీ ఉపసర్పంచ్ ప్రమీల, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

### నూతన ధర్మకర్తల మండలికి దరఖాస్తు చేసుకోవాలి

**షాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అంతారం గ్రామంలో శ్రీఆంజనేయస్వామి దేవస్థానం దేవాదాయ ధర్మదాయ శాఖ నుండి నూతన ధర్మకర్తల మండలికి దరఖాస్తు చేసుకోవాలని దేవాదాయ శాఖ ఏవో శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.... నూతన ధర్మకర్తల మండలికి ఆసక్తి కలవారు ఈనెల 19వ తేది వరకు తమ దరఖాస్తులను దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సచంద్రయ్య**



అధికారులకు సమ్మె నోటీసును అందిస్తున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

**కొడంగల్,ఫిబ్రవరి 1ప్రభాతవార్త** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన గురువారం మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటిసును స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారులకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్లో పాలొ ంటారని తెలియజేస్తు సమ్మె నోటీసు అందించడం జరిగిందన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులని బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మధ్యాహ్న భోజన నిర్వహణకు స్వచ్ఛంధ సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.అన్ని రకాల ఆహార వస్తువులపై జీఎస్టీని ఉపసంహరించాలని,అలాగే నూతన విద్యా విధానం-2022 చట్టాన్ని రద్దు చేయాలనే తదితర డిమాండ్లతో సమ్మె చేపట్టను న్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు పద్మమ్మ,అనంతమ్మ,లావణ్య, లక్ష్మీ,దేవమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

### తాజా స్టోర్ను ప్రారంభించిన ఔలెర్త

విలాసవస్త్రుతో కూడిన జీవితాన్ని పునర్నిర్వచించే దిశగా గణనీయమైన పురోగతి సాధిస్తోన్న ఔలెర్త హైదరాబాద్లోని ప్రతిష్టాత్మకమైన బంజారాహిల్స్ లో తన స్టోర్ను వైభవంగా ప్రారంభించినట్లు వెల్ల డించింది. ఈ ప్రారంభం ఔలెర్త ప్రయాణంలో ఒక కీలక ఘటాన్ని సూచిస్తుంది. సంప్రదాయ విలాస నుంచి డిజైన్ నైపుణ్యం పర్యావరణ అనుకూలత కలిసి ఉండే ప్రపంచానికి మారడాన్ని ఇది సాధ్యం చేయనుంది.

# ప్రజాసేవ చేయడానికి పదవులే అక్కర్లేదు

**మండల సమావేశంలో జడ్పిచైర్పర్సన్ సునీతారెడ్డి**
**-పదవికాలం ముగిసిన సర్పంచులకు ఘనంగా సన్మానం**

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 01,ప్రభాతవార్త:** ప్రజాసేవా చేయడానికి పదవులే అక్కర్లేదని,మహిళలకు చట్ట సభల్లో రాజకీయపార్టీలు అవకాశం కల్పించాలని జడ్పి చైర్పర్సన్ పట్నం సునీతారెడ్డి అన్నారు.గురువారం దౌల్తాబాద్ మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మండల కేంద్రంలోని చెన్నకేశవ ఫంక్షన్హాల్లో ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...ఐదేళ్ల పాటు మహిళలు స్థానిక సంస్థల్లో ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి వన్నె తెచ్చేల పనిచేశారని కొనియాడారు.గతంలో జడ్పీటీసీలు,ఎంపీపీలుగా పనిచేసిన వారు ఇప్పుడు ఎమ్మెల్యేలు,సీఎం అయ్యారని ఆడవాళ్లు కూడా చట్టాలు చేసే స్థాయికి ఎదగాలని కోరారు.ప్రజా సేవ చేయడానికి పదవులే అక్కర్లేదని అన్నారు.జిల్లా పరిషత్ నుంచి అన్ని మండలాలకు నిధులు కేటయించి సీసీ రోడ్లు,మురుగు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీఛైర్ఫర్సన్ సునితారెడ్డి

కాలువలు నిర్మించామని అన్నారు.అప్పుడు గతంలో నరేందర్రెడ్డి ఎమ్మెల్యేగా బాగా పనిచేశారని,ఇప్పుడు కొడంగల్ నుంచి సీఎం రేవంత్రెడ్డి ఉన్నారు కాబట్టి మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

**సర్పంచులకు ఘన సన్మానం...**

మండల కేంద్రంలోని లక్ష్మి చెన్నకేశవ ఫంక్షన్హాల్లో జరిగిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డితో కలిసి జడ్పిఛైర్పర్సన్ సునీతారెడ్డి పాల్గొన్నారు.సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కష్టపడి పనిచేశారని కొనియాడారు.వారి సేవలు మరువలేనివన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్కుమార్,జడ్పీటీసీ మహిపాల్,వైస్ ఎంపీపీ మహిపాల్రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్రెడ్డి,నాయకులు దామోదర్రెడ్డి,కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్,ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కేశవరెడ్డి,సర్పంచులు,ఎంపీటీసీలు,అధికారులు పాల్గొన్నారు.



సర్పంచులను సన్మానిస్తున్న జడ్పీఛైర్పర్సన్,మాజీ ఎమ్మెల్యే



సర్పంచ్లను సన్మానిస్తున్న ఎంపీపీ తదితరులు

## సర్పంచ్ల కృషితోనే గ్రామాల అభివృద్ధి

**-సర్పంచ్ల సన్మాన సభలో ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్**

**కొడంగల్,ఫిబ్రవరి 1ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్లు ఎంతో కృషి చేశారని ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,అనంద్రెడ్డిలు అన్నారు.సర్పంచ్ల పదవికాలం ముగియడంతో గురువారం పట్టణంలోని సీఎం రేవంత్రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత 5 సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్లు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.సర్పంచ్లు తమ పదవులకే విరమణ కానీ ప్రజా సేవకు కాదని,ఇకముందు అభివృద్ధిలో అందరు సహయ సహకారాలు అందించాలని గుర్తు చేశారు.అనంతరం రావులపల్లి,చిట్లపల్లి,ఇందనూర్,హస్నాబాద్,హుస్సేన్పూర్,పెద్దనందిగామ,ఆశమ్మకుంట తండా తదితర గ్రామాల సర్పంచ్లు రమేష్రెడ్డి,వెంకట్రెడ్డి, బాల్రెడ్డి, సంజీవ్రెడ్డి,బి.పకీరప్ప,శంకర్నాయక్లను పూలమాలలు,శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏన్గుల భాస్కర్,కాంగ్రెస్ నాయకులు సోమశేఖర్,సతి రెడ్డి,అంబయ్యగౌడ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ పోలే ఆందోళన వద్దు

**ఇబ్రహీంపట్నం సిఐ ఆంజనేయులు**



రికవరీ అయిన సెల్ ఫోన్లను బాదితులకు అందజేస్తున్న సిఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** సెల్ఫోన్ పోయిన, దొంగలించిన ఆందోళన వద్దని వేంటనే ఐఎంఈఐ నెంబర్తో పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఇబ్రహీంపట్నం సిఐ అంజనేయులు ప్రజలకు సూచించారు. చోరికి గురైన రూ.3.50 లక్షల విలువగల 15 సెల్ సిఐఈఆర్ పోర్టల్తో రికవరీ చేసి భాదితులకు గురువారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో అందజేశారు. ఈ సందర్భంగా సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ..చోరీకి గురైన లేద పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ రికవరి చేయడానికి సిఐఈఆర్ పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సెకండ్ హ్యాండ్ సెల్ఫోన్ కోనుగోలు చేసేటప్పుడు జాగ్రతగా ఉండాలని ప్రజలకు, సెల్ఫోన్ దుకాణ యజమానులకు విజ్ఞప్తి చేసారు. అదేవిదంగా ఇబ్రహీంపట్నంలో ప్రతి బుదవారం జరిగే సంతలో చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ రికవరీ కావడంతో భాదితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. రికవరి చేసిన వారిలో ఎస్ఐ మారయ్య, నాగరాజు, ఇబ్రహీంపట్నం క్రైం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ నగేష్, కోటేశ్వవరరావు, బాబు రావు, శ్రీలత, కవిత తదితరులున్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి

**చేవెళ్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడగా తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిదిలోని రామన్నగూడ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేవెళ్ల మండల పరిదిలోని తంగడిపల్లి గ్రామానికి చెందిన కావలి గోపాల్(52). చేవెళ్ల పట్టణ కేంద్రంకు పని నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో రామన్నగూడలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ క్రమంలో గోపాల్ తలకు తీవ్ర రక్తగాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి పోస్టుమార్టం గదిలో ఉంచారు. ఈ మేరకు పోలీసులు శవపరీక్ష నిర్వహించి శుక్రవారం ఉదయం బంధువులకు అప్పగించనున్నట్లు తెలిపారు.

## ముగిసిన సర్పంచుల పాలన..నేటి నుంచి 'ప్రత్యేక'పాలన

**-10 మంది అధికారుల నియామకం**

**ఘట్కేసర్, ఫి బ్రవరి 1, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీకాలం గురువారంతో ముగిసింది. సర్పంచుల పరిపానలకు సమయం ముగియడంతో శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన సాగనుంది. 2018 జనవరిలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగగా ప్రజాప్రతినిధులు 5 సంవత్సరాల పాటు పదవిలో కొనసాగి ప్రజలకు సేవలు అందించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది సర్పంచులను సత్కరించి వీడ్కోలు పలికారు. సర్పంచుల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఘట్కేసర్ మండలంలోని 11 గ్రామపంచాయతీలకు గాను పది మంది ప్రత్యేకాధికారులను నియమిస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఘణాపూర్, వెంకటాపూర్ గ్రామాలకు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ డి.సరితను నియమించారు. గ్రామపంచాయతీలకు పలువురు జిల్లా స్థాయి అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించారు. శుక్రవారం నుంచి గ్రామాల్లో అధికారులు విధుల్లోకి చేరనున్నారు.

### మంచి పౌరులుగా ఎదిగేందుకు సాంఘిక శాస్త్రం ఎంతో ఉపయోగం

**శంకర్పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** సమాజంలో మంచి పౌరులుగా ఎదిగేందుకు సాంఘిక శాస్త్రం యొక్క అధ్యయనం ఎంతగానో దోహదపడుతుందని మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ అన్నారు. శంకర్పల్లి మండలం సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం గురువారం నిర్వహించిన సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ శంకర్పల్లి టిఎస్ మోడల్ స్కూల్లో శంకర్పల్లి మండలంలోని 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ శంకర్పల్లి మండలం మోడల్ ఆఫీసర్ నరహరి, రావులపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు జయసింహారెడ్డి, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ మధురవేణితో కలిసి టాలెంట్ టెస్టులో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత ఉద్యోగ పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే సాంఘిక శాస్త్రం ప్రాముఖ్యత ఎంతగానో అవసరమని అన్నారు. ప్రతిభను కనబర్చి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ టీచర్స్ ఫోరం శంకరపల్లి మండల ఉపాధ్యాయులు పాపగారి ఆశీర్వాదం, జంగయ్య, వనజ, బలరామ్, మోహన్రెడ్డి, రాజేందర్, కృప, మధుర, స్వప్న, వర్ణలత, వరలక్ష్మి, వెంకటేష్, ప్రభాకర్లు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్రెడ్డి

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

**ఘట్కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి ఆహారం అందించాలని ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్రెడ్డి సూచించారు. ఘట్కేసర్ మండలం ఘణాపూర్ రోడ్డులోని మహాత్మా జ్యోతిభాపూలే బాలుర గురుకుల పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసి రుచి, నాణ్యతను చూశారు. పలు తరగతులను తిరిగి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి విద్య, మెరుగైన వసతి, మంచి బోజనం పెట్టాలని గురుకులం సిబ్బందికి సూచించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఉవ్వాలని, నాణ్యమైన విద్యాశిదానం, ఇంగ్లీష్ మీడియంలో భోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి అందిస్తున్నారని, పిల్లలు కూడా కష్టపడి చదివి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఎంపిపి వెంట నాయకులు బసవరాజుగౌడ్, అశోక్, దినేష్, శివరాజ్గౌడ్, శంకర్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం కాలనీల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఘట్కేసర్ ఏఇ జి.సతీష్కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అంకుషాపూర్ 33/11 కెవి ఉపకేంద్రం పరిధిలోని ఎన్ఎఫ్సీనగర్ 11 కెవి ఫీడర్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. చెట్లకొమ్మలు తొలగిస్తున్న కారణంగా ఎన్ఎఫ్సీనగర్, బొక్కోనిగూడ, పరమేశ్వరీనగర్ కాలనీల్లో కెవి కరెంటు ఉండదని తెలిపారు. బొక్కోనిగూడ 11 కెవి ఫీడర్ పరిధిలోని వ్యవసాయ కనెక్షన్లకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని ఏఇ సతీష్కుమార్ కోరారు.

## బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం : ఏఎస్ఐ పద్మ

**షీ టీమ్స్పై విద్యార్థులకు అవగాహన**



విద్యార్థులకు షీటీమ్స్ పై అవగాహన కల్పిస్తున్న షీటీమ్స్ ఏఎస్ఐ పద్మ

**చేవెళ్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** షీ టీమ్స్ పై గురువారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడిపల్లి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ ఏఎస్ఐ పద్మ మాట్లాడుతూ... బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమన్నారు. పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100,సైబర్ నేరాలకు 1930కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై కూడా దృష్టిసారించాలన్నారు. క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గోపాల్,ఉపాధ్యాయులు మల్లేష్,శ్రీకాంత్,జయశ్రీ,అశ్వినీ, చేవెళ్ల షీటీమ్స్ సిబ్బంది మల్లేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

**ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు శిరీష**

**చేవెళ్ల, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు శిరీష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు.

## సమస్యలు పరిష్కారం కాని సమావేశాలు ఎందుకు?

**-సమావేశంలో ప్రజా ప్రతినిధుల ఆగ్రహం**

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 01,ప్రభాతవార్త:** ప్రతి మూడు నెలలకొకసారి ఎంపీడీఓ కార్యలయంలో నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం గురువారంరోజు ఎంపీపీ పటేల్ విజయ్కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా జడ్పీఛైర్పర్సన్ పట్నం సునితారెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండానే సమావేశాన్ని ముగించారని పలువురు ప్రజాప్రతినిధులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలు పరిష్కారం కాని సమావేశలు ఎందుకని అన్నారు.ఈ సమావేశాల్లో ప్రజల సమస్యలు కేవలం చర్చించడానికె పరిమితమయ్యాయి తప్పా,సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.ఉపాధిహామి ఫథకానికి సంబంధించిన బిల్లులు ఇంతవరకు చెల్లించకపోవడంతో తమ పదవికాలం ముగిసిపోయిందని ప్రజలు కాల్లు అరిగేల ఆఫీసుల చుట్టు తిరిగిన అధికారులు బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. శిశు సంక్షేమశాఖ అంశం ప్రస్తావనలో సంబంధిత అధికారి అంగన్వాడి సెంటర్లను పర్యవేక్షింయడం లేదని చిన్న పిల్లలకు పాడైన గుడ్లు పంపిణీ చేస్తున్నారని పలువురు ప్రజా ప్రతినిధులు సభా దృష్టికి తీసుకువచ్చారు.అధికారులు ఇప్పటికైన చొరువతీసుకోవాలని ప్రజల జీవితాలతో చలగాలం ఆడొద్దని ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జడ్పీఛైర్పర్సన్ సునితారెడ్డి,ఎంపీపీ పటేల్ విజయ్కుమార్ అధికారులను హెచ్చరించారు. ఎదిఎమైనా ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండానే తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం ముగిసింది.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్,వైస్ ఎంపీపీ మహిపాల్రెడ్డి,ఎంపిడీఓ తిరుమల స్వామి,అయా శాఖలకు సంబంధించిన అధికారులు,మండల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కేసిఆర్కు శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కెసిఆర్ను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్కుమార్.ఎమ్మెల్యేగా, బిఆర్ఎస్ఎల్పి నేతగా గురువారం భాద్యతలు స్వీకరిచడంతో శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత



ఇబ్రహీంపట్నం బాగాయత్లో సర్వే నెంబర్ 199 ప్రభుత్వ భూమిలో అక్రమనిర్మాణాలను కూల్చి వేస్తున్న తహసీల్దార్ అన్వర్, రెవెన్యూ సిబ్బంది

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం బాగాయత్లో సర్వే నెంబర్.199లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో గురువారం వాటిని కూల్చివేసారు. ప్రభుత్వ భూమిలో అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టరిత్య కఠిన చర్యలు ఉంటాయని ఇబ్రహీంపట్నం తహసీల్ధార్ అన్వర్ హెచ్చరించారు.

## ప్రోటోకాల్పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం

**అంగన్వాడీ భవనం శంకుస్థాపనకు జడ్పీటీసీని పిలవకపోవడం ఏమిటి : కొత్తూర్ జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణ**

**కొత్తూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** జడ్పీ నిధులతో నిర్మించే అంగన్వాడీ కార్యాలయ భవనం శంకుస్థాపనకు జడ్పీటీసీని పిలుకపోవడం ఏమిటని కొత్తూర్ జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణ ప్రశ్నించారు. కొత్తూర్ మండల పరిధిలోని ఎస్బిపల్లిలో బుధవారం అంగన్వాడీ కార్యాలయ శంకుస్థాపనకు తనకు ఆహ్వానం లేకపోవడంపై ఆమె విలేకర్లతో గురువారం కొత్తూర్లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ.... ఎస్బిపల్లిలో అంగన్వాడీ భవనం శిథిలావస్థలో ఉంటే కొత్త భవనం కోసం తాను కష్టపడి నిధులు తెచ్చి టెండర్ కూడా చేయించానని తెలిపారు. ప్రభుత్వం మారి కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేసిందన్నారు. తాను జడ్పీచైర్పర్సన్ను ప్రారంభోత్సవం చేద్దామని అడిగితే బుధవారం సమయం లేదని మరో రోజు పెట్టుకుందామని చెప్పారన్నారు.కానీ ఎస్బిపల్లి కాంగ్రెస్ నాయకులు 31వ తేదీతో సర్పంచ్ల పదవీకాలం ముగియనుందన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను పిలిచి హడవిడిగా శంకుస్థాపన చేయించారన్నారు. జడ్పీ నిధులతో నిర్మిస్తున్న అంగన్వాడీ భవనానికి తాను,జడ్పీచైర్పర్సన్ లేకుండా ఎలా శంకుస్థాపన చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఇలాంటి సాంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఉందన్నారు. అంజయ్యయాదవ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామంలోకి వస్తే ప్రతిపక్ష నాయకులనే ఫస్ట్ కలిచేవారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా సర్పంచులకు, ఎంపీటీసీలకు నిధులు ఇచ్చేవారన్నారు. వీర్లపల్లి శంకర్ అలాంటి పద్ధతిని పాటించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రోటోకాల్ పాటించకపోవడంపై తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

## గ్రామాభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమం కోసం కృషి

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




సర్పంచులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచుల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గురువారం కొత్తూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పిన్నింటి మధుసూదన్రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని సర్పంచులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డి, ఎంపీపీ పిన్నింటి మధుసూదన్రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి వైపు పయనిస్తాయన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు చేసిన అభివృద్ధిని ఈసందర్భంగా ఎంపీపీ కొనియాడారు. అంతకుముందు వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ తమ గ్రామాల అభివృద్ధికి సహకరించిన పాలకవర్గానికి, ఓటు వేసి గెలిపించిన ఆయా గ్రామాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన గ్రామపంచాయతీల అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్లామని ఈసందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు అంబటి ప్రభాకర్, బ్యాగరి సత్తయ్య, కాట్న రాజు, రవినాయక్, మామిడి వసుంధరమ్మ, వడ్డే తులసమ్మ, బాలయ్య, మైసిగళ్ల రమాదేవి రమేష్, అరుణ, రమేష్, సంతోష్నాయక్,అజయ్నాయక్, వెంకట్రెడ్డి, ఉపసర్పంచులు దయానంద్, గుప్తా, దశరథ్నాయక్, మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, చింతసాయి తేజేశ్వర్, రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.